https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
శుక్రవారం | 02-02- 2024 | సంపుటి: 14 , సంచిక: 301, నిజామాబాద్ పేజీలు : 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526



## మరో రెండు గ్యారంటీలు
# అమలు చేద్దాం

- ఈ బడ్జెట్లోనే వాటికి నిధుల కేటాయింపు
- అర్హులందరికీ లబ్ధి చేకూరేలా పథకాల అమలు
- ఒక్క అర్హుడికి నష్టం జరగకుండా చూడాలి
- ప్రజా పాలన దరఖాస్తుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి): ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నఅర్హులందరికీ లబ్ధి జరిగేలా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మరో రెండు గ్యారంటీల అమలుకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం సచివాలయంలో కేబినేట్ సబ్ కమిటీ మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలపై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించారు. ఈ మూడు గ్యారంటీల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వీటిలో రెండింటిని తక్షణమే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం చెప్పారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది.. ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్ లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని సీఎం ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి కేబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు, వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అయిదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు నివేదించారు.

తరువాయి 2వ పేజీలో...


## ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ, ఏపీ
# నో అబ్జక్షన్




## కేఆర్ఎంబీకి తెలుగు రాష్ట్రాల వెల్లడి
## వాటాల పంపకం కోసం త్రిసభ్య కమిటీ
## ముగిసిన కృష్ణబోర్డు సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి): కృష్ణా బోర్డు పరిధిలో ప్రాజెక్టుల ఆపరేషన్ కు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు ఒప్పుకున్నాయి. గురువారం హైదరాబాద్‌లో కేఆర్ఎంబీ సమావేశం నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లో నీటి వాటాల పంపకం కోసం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వాటాల కేటాయింపుపై త్రిసభ్య కమిటీదే తుది నిర్ణయమని తెలిపాయి. అనంతరం ఏపీ ఈఎన్సీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ బోర్డు పరిధిలో మొత్తం 15 ఓటిస్ లలో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్ కు చెందినవి ఉన్నాయన్నారు. ప్రాజెక్టుల ఆపరేషనల్ కోసం ఇరు రాష్ట్రాల నుంచి స్టాఫ్ కేటాయింపు ఉంటుందన్నారు. ప్రాజెక్టుల ఆపరేషనల్ ప్రోటోకాల్ త్రిసభ్య కమిటీ అప్పుడున్న పరిస్థితుల్లో తీసుకుంటారన్నారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీలు, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదల చేయడానికి ఒప్పుకున్నారన్నారు.

తరువాయి 2వ పేజీలో...




## మధ్యంతర బడ్జెట్..
# ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్న వేళ రైతులు, పేదలను ఆకర్షించేలా కేంద్ర పద్దులో కొన్ని ప్రకటనలు వెలువడ్డాయి. పర్యటకం, హౌసింగ్ రంగాల అభివృద్ధికి కేటాయింపులు చేసినా, అదే సమయంలో కొన్ని రంగాల వారికి నిరాశే మిగిలింది. మరి ఈ తాత్కాలిక పద్దుతో ఎవరికి లాభం? ఎవరికి నష్టం? ఓసారి చూద్దాం.

**వీరికి ప్రయోజనకరం**

బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం దక్కింది. సాగులో ప్రైవేటు, ప్రభుత్వ పెట్టుబడులు పెంచే దిశగా, నూనె గింజల ఉత్పత్తిలో స్వావలంబన సాధించేలా కేంద్రం ప్రకటనలు చేసింది. దీంతో పాటు పాడి రైతుల అభివృద్ధి, మత్స్య సంపద పెంచేందుకు పథకాలను తీసుకురానుంది. బస్తీలు, అద్దె ఇళ్లల్లో నివసించేవారు తమ సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా 'హౌసింగ్ స్కీమ్'ను తీసుకురానున్నారు. సామాన్యులపై విద్యుత్తు బిల్లుల భారం తగ్గించేలా 'రూఫ్ టాప్ సోలారైజేషన్' పథకాన్ని అమలు చేయనున్నారు.

2లో



## హామీల అమలు
# ఈజీ కాదు

-కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో బయటపెడదాం
-కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడం దారుణం
-కేంద్ర ప్రభుత్వ చర్యపై పార్లమెంట్‌లో నిరసన తెలపాలి
-బీఆర్ఎస్ ఎంపీలకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం
-ఎమ్మెల్యేగా ప్రమాణం.. హాజరైన నేతలు, ప్రజాప్రతినిధులు

4లో

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి): పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను రాజీలేని పోరాటాలతో కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, స్వరాష్ట్రాన్ని పదేండ్ల అనతికాలంలోనే ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ప్రగతిపథంలో నడిపించి, దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని చెప్పారు.



# రూ.47.66లక్షల కోట్లతో బడ్జెట్

ఆర్థిక ప్రగతే లక్ష్యంగా సాగిన మధ్యంతర బడ్జెట్
యువత, పేదలు, మహిళలు, కర్షకులకు పెద్దపీట
పరిశోధన కోసం రూ.లక్ష కోట్లతో ప్రత్యేక నిధి
ప్రత్యక్ష, పరోక్ష పన్నుల్లో ఎలాంటి మార్పులేదు
మౌలిక రంగానికి 11.1% పెరుగుదలతో 11.11లక్షల కోట్ల కేటాయింపు
సంస్కరణల అమలుకు రాష్ట్రాలకు 50ఏళ్ల పాటు రూ.75వేల కోట్ల వడ్డీలేని రుణం
రక్షణ రంగానికి 20శాతం పెరిగిన కేటాయింపులు
అన్ని ఆగ్రో క్లైమెట్ జోన్లకు నానో డిఏపి సరఫరా
ఐదు సమీకృత అక్వా పార్కులు
మధ్యంతర బడ్జెట్‌లో నిర్మలాసీతారామన్
ప్రజాకర్షక పథకాలకు స్వస్తి, వేతన జీవులకు నిరాశ


2లో

## ఆ సినిమా వాళ్లందరూ
# మంచోళ్లు

## - డ్రగ్స్ కేసులు కొట్టివేసిన కోర్టు




హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి): టాలీవుడ్ డ్రగ్స్ కేసులో ఎక్సైజ్ శాఖకు నాంపల్లి కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. 8 కేసుల్లో ఆరు కేసులు కొట్టేసింది. ఎఫ్ఎస్ఎల్ నివేదిక ఆధారంగా కేసులు కొట్టేసింది. సరైన ఆధారాలు లేవని కేసులు కొట్టేసింది. ఎక్సైజ్ శాఖ సరైన ప్రొసీజర్ పాటించలేదని కోర్టు తెలిపింది. 2018లో కొంత మంది నటీనటులపై కేసులు నమోదు చేసింది ఎక్సైజ్ శాఖ. దీనిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక సిట్ ను ఏర్పాటు చేసింది. మొత్తం 8 కేసులు నమోదు చేసింది సిట్. అప్పట్లో నెలల తరబడి పలువురి టాలీవుడ్ నటులను ఎక్సైజ్ శాఖ విచారించింది. నటీనటుల దగ్గర నుంచి గోళ్లు, వెంట్రుకలు, శాంపిల్స్ తీసుకుంది ఎక్సైజ్ శాఖ. శాంపిల్స్‌ను ఎఫ్ఎస్ఎల్ కు పంపించింది. డైరెక్టర్ పూరీ జగన్నాథ్, తరుణ్‌ల శాంపిల్స్ మాత్రమే పరిశీలించింది ఎఫ్ఎస్ఎల్. అయితే వీళ్లిద్దరి శరీరంలో డ్రగ్స్ ఆనవాళ్లు లభించలేదని ఎఫ్ఎస్ఎల్ తేల్చింది. దీంతో సరైన సాక్ష్యాలు లేవని 8 కేసుల్లో 6 కేసులకు ఎలాంటి ఆధారాలు లేవని కొట్టేసింది.



## తెరుచుకున్న 'జ్ఞానవాపి'
# భూగర్భ గృహం..
### - మూడు దశాబ్దాల తర్వాత పూజలు!

వారణాసి: జ్ఞానవాపి ప్రార్థనా మందిరంలో భూగర్భ గృహంలోని హిందూ దేవతల విగ్రహాలకు బుధవారం రాత్రి పూజలు చేశారు. దీని కోసం ఓ పూజారి కుటుంబానికి వారణాసి జిల్లా కోర్టు బుధవారం అనుమతి మంజూరు చేసిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాలు వెలువడిన గంటల వ్యవధిలోనే సీలు వేసి ఉన్న భూగర్భ గృహం మార్గాన్ని తెరిచే ఏర్పాట్లు చేశారు. భారీ భద్రత నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుప్రీం కోర్టు న్యాయవాది విష్ణు శంకర్ జైన్‌తో పాటు కాశీ విశ్వనాథ్ ట్రస్టు ప్రతినిధులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. "కోర్టు ఆదేశాలను పాటిస్తూనే పూజలు చేశారు. కాశీ విశ్వనాథ ట్రస్టు పూజారి 'శయన హారతి' నిర్వహించి విగ్రహాల ముందు అఖండ జ్యోతి వెలిగించారు.

తరువాయి 2వ పేజీలో...



## మరో రెండు గ్యారంటీలు

# అమలు చేద్దాం

మొదటి పేజీ తరువాయి...

వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమిచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు.

దరఖాస్తు చేయని వారుంటే.. నిరంతర ప్రక్రియగా మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజీపీ రవిగుప్తా, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహాన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హెూం శాఖ సెక్రటరీ జితేందర్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ, ఏపీ

# నో అబ్జక్షన్

మొదటి పేజీ తరువాయి...

ఏప్రిల్ లో అయిదు టీఎంసీలు ఏపీకి ముందుగానే కేటాయిస్తారన్నారు. ప్రాజెక్టుల ఆపరేషనల్ కోసం తెలంగాణ ఒప్పుకుందని ఆయన తెలిపారు.

**పవర్ స్టేషన్స్ పై ఇంకా నిర్ణయం తీసుకోలే**

తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ ఎంబీకి ఇవ్వడం జరిగిందన్నారు. పవర్ స్టేషన్స్ పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జునసాగర్ ను తెలంగాణ, శ్రీశైలంను ఏపీ చూసుకుంటాయన్నారు. ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయన్నారు. రాష్ట్ర డిమాండ్స్ తీర్చాలని కేంద్రానికి లేఖలు రాసామని, ఇంకా అక్కడ నుంచి నిర్ణయం రాలేదన్నారు. ప్రాజెక్టుల వద్ద భద్రతను పరిస్థితిని భట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుందన్నారు. కేఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలోకి వెళ్తాయన్నారు. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదన్నారు. ఆపరేషనల్, నీటి విడుదలను బోర్డు చూసుకుంటుందన్నారు. సీఆర్పీఎఫ్ దళాలు సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటాయన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ కోసం 40: 45 స్టాఫ్ కేటాయింపు కావాలని అడుగుతున్నామని ఆయన తెలిపారు.



# రూ.47.66లక్షల కోట్లతో బడ్జెట్

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో మధ్యతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కావడం గమనార్హం. ఎన్నికల సంవత్సరం అయినప్పటికీ ఆర్థిక మంత్రి ప్రజాకర్షక పథకాల జోలికి వెళ్లక పోవడంతో పాటు మౌలిక సదుపాయాల రంగానికి రూ. 11.11 లక్షల కోట్ల మేరకు కేటాయింపులు జరపడంతో పాటుగా గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఏప్రిల్‌నుంచి రాబోయే నాలుగు నెలల కాలానికి సమర్పించిన తాత్కాలిక బడ్జెట్ పరిమాణం మొత్తం రూ. 47.66 లక్షల కోట్లు కాగా, వివిధ మార్గాలద్వారా ఆదాయం రూ. 30.80 లక్షల కోట్లుగా అంచనా వేశారు. దాదాపు గంట పాటు సాగిన బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వ్యక్తిగత, కార్పొరేట్ ఆదాయం పన్ను శ్లాబుల్లో ఎలాంటి మా ర్పులు చేయకపోవడం గమనార్హం. అయితే ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదాస్పద డిమాండ్ నోటీసులు అందుకున్న వారికి మాత్రం ఊరట కల్పించారు. దేశంలో ఉన్నది నాలుగు వర్గాలు.. పేదలు, రైతులు, యువత, మహిళలు (గరీ బీ, యూత్, అన్నదాత, నారీశక్తి.. జ్ఞాన్) అని గతంలో ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించినట్లుగా గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ నాలుగు వర్గాలను వికసిత్ భారత్ మూలస్తంభాలుగా ప్రకటించింది. ఈ తాత్కాలిక బడ్జెట్ ‘జ్ఞాన్’సాధికారికతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడమే తమ లక్షమని బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆ దిశగానే బడ్జెట్‌లో చర్యలను ప్రకటించారు. ‘2047 నాటికి దేశాన్ని అభివృద్ధి భారత్‌గా చేయాలన్న కలను సాకారం చేయడానికి రా బోయే అయిదు సంవత్సరాలు కనీ వినీ ఎరుగని అభివృద్ధి, బంగారు క్షణాలుగా ఉంటాయి’ అని ఆర్థిక మంత్రి అన్నా రు. ‘సంస్కరణ, నిర్వహణ, పరివర్తన ’అన్న సూత్రం మార్గదర్శకంగా తమ ప్రభుత్వం వచ్చే తరం సంస్కరణలను కొనసాగిస్తుందని ఆమె చెప్పారు.

**మౌలిక రంగానికి 11 శాతం నిధుల పెంపు**

గత ఏడాదితో పోలిస్తే రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఆహా రం, ఎరువులు, ఇంధన సబ్సిడీలను 8శాతం మేర తగ్గించాలని మధ్యంతర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. అయితే గ్రామీణ ఉపాధి పథకం అయిన ‘మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం’కు కేటాయింపుల్లో ఎ లాంటి మార్పులు చేయలేదు. అయితే ప్రపంచంలోనే అత్యధికంగా ఉన్న ప్రస్తుత వృద్ధి రేటును నిలకడగా కొనసాగించడంతో పాటుగా మరిన్నిఉపాధి అవకాశాలను రోడ్లు, రేవు లు, విమానాశ్రయాలు లాంటి మౌలిక రంగంలో వ్యయాన్ని 11 శాతం మేర అంటే రూ. 11.1 లక్షల కోట్లకు పెంచారు. అంతేకాకుండా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చే యడం కోసం కేంద్రం రాష్ట్రాలకు రూ. 1.3 లక్షల కోట్ల నిధులను సమకూరుస్తుంది.

**2 కోట్ల ఇళ్ల నిర్మాణం**

బస్తీలు, అద్దె ఇళ్లలో నివసించే పేదలు, మధ్య తరగతి వారి సొంతింటి కలను సాకారం చేయడానికి పిఎం ఆవాస్ యోజన కింద రాబోయే అయిదేళ్లలో 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్షంగా పెట్టుకున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. అలాగే గత తొమ్మిదేళ్ల కాలంలో 24.82 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని కొద్ది రోజుల క్రితం నీతి ఆయోగ్ ప్ర కటించిందని, ‘సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్’కు కేంద్రప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత వల్లనే ఇది సాధ్యమయిందని నిర్మ లా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. కాగా పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి వాటిని ప్రపంచ స్థాయిలో మార్కెట్ చేస్తుందని కూడా మంత్రి తెలిపారు.

**‘అన్నదాత’కు మరింత చేయూత**

కాగా కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేశారు. రైతులను ‘అన్నదాతలు’గా అభివర్ణించిన నిర్మలా సీతారామన్ వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి కోసం ప్రబ్లిక్, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన కింద్వారా 38లోల మంది అన్నదాతలకు ప్రయోజనం చేకూరిందని, 10లక్షల మందికి ఉపాధి లభించిందన్నారు. ‘మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ యోజన’ద్వారా 2.4 లోల స్వయం సహాయక బృందాలకు, వ్యక్తిగతంగా మరో 60వేల మందికి రుణ సహాయం అందించినట్లు చెప్పారు. పంట కోత అనంతరం నష్టాల నివారణ, దిగుబడి, ఆదా యం పెంపు కోసం చర్యలు తీసుకొంటామని చెప్పారు. మొ త్తంమీద వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు రూ. 1.27 లక్షల కోట్లు, మత్స, పశుపోషణ, పాడి మంత్రిత్వ శాఖకు రూ. 7,105 కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖకు రూ. 3,290 కో ట్లు బడ్జెట్‌లో కేటాయించారు. నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించేందుకు కృషి చేస్తామన్నారు. కాగా ఎన్నికల ముందు ఏటా పిఎం కిసాన్ సాయాన్ని రూ. 6 వేలనుంచి రూ. 8 వేలకు పెంచుతారని వార్తలు వచ్చాయి కానీ బడ్జెట్‌లో ఆ దిశగా ఎలాంటి ప్రకటనా చేయకపోవడం గమనార్హం. పంట రుణాలమంజూరు లక్ష్యాన్ని పెంచుతారని ఆశించారు కానీ బడ్జెట్‌లో ఆ దిశగా ఎలాంటి ప్రకటనా లేదు.

ఇక నారీమణులను లక్షాధికారులను చేసే ‘లఖ్‌పతి దీదీ’ పథకాన్ని మూడు కోట్ల మందికి విస్తరించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అలాగే మహిళలకు ఉన్నత విద్యను అందించడానికి, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారత కోసం పలు చర్యలను చేపట్టామని, గత పదేళ్ల క్లాంలో ఇవి సత్ఫలితాలను ఇచ్చాయని కూడా నిర్మలమ్మ తెలియజేశారు. 9 14 ఏళ్ల మధ్య బాలికలు గర్భాశయ కేన్సర్ బారిన పడకుండా ఉండేలా వ్యాక్సినేషన్‌ను చేపడతామని కూడా ప్రకటించారు.

# ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

మొదటి పేజీ తరువాయి...

పద్దులో పర్యటక రంగానికి కేంద్రం పెద్దపీట వేసింది. పర్యటక కేంద్రాలను అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో మార్కెట్ కల్పించేలా రాష్ట్రాలను ప్రోత్సహించనుంది. ఇందు కోసం దీర్ఘకాల వడ్డీ రహిత రుణాలను ఇవ్వనుంది.

‘టార్గెట్ లక్షద్వీప్’ దిశగా బడ్జెట్‌లో అడుగులు..!

**ఈ రంగాలకు నిరాశే..**

మౌలిక వసతుల రంగానికి 11.11 శాతం వృద్ధితో రూ. 11.11 లక్షల కోట్లను కేటాయించారు. అయితే, ఈ రంగంలో ఉన్న సవాళ్లను పరిష్కరించేందుకు ఈ పెట్టుబడులు మరింత పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని మరింత పెంచాలని చేయాలని కేంద్రం భావిస్తోంది. కానీ, ఇందుకు అవసరమైన 1.2 బిలియన్ డాలర్ల సబ్సిడీ ప్రోగ్రామ్ ఈ ఏడాది మార్చితో ముగియనుంది. దీని పొడిగింపుపై బడ్జెట్‌లో ప్రకటన చేయలేదు.

బంగారం దిగుమతులపై ప్రస్తుతం 15 శాతం సుంకం విధిస్తోంది. దీని వల్ల దేశంలోకి పసిడి అక్రమ రవాణా పెరిగిందని... సుంకాన్ని తగ్గించాలని పరిశ్రమ వర్గాలు డిమాండ్ చేశాయి. కానీ, ఇందుకు అనుగుణంగా బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఈ నేపథ్యంలోనే స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఆయా షేర్లు నష్టపోయాయి. పద్దులో వేతన జీవులకు ఊరట లభించలేదు. ఎన్నికల నేపథ్యంలో పన్ను విధానాల్లో మార్పుల జోలికి కేంద్రం వెళ్లలేదు. అయితే, ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదాస్పద డిమాండ్ నోటీసులు అందుకున్న వారికి ఉపశమనం కల్పించారు.

# తెరుచుకున్న ‘జ్ఞానవాపి’ భూగర్భ గృహం..

## - మూడు దశాబ్దాల తర్వాత పూజలు!

మొదటి పేజీ తరువాయి...


రోజుకు నాలుగు సార్లు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు” అని జైన్ ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. పూజల కోసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఈ గృహం తెరుచుకున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు నాగేంద్ర పాండే వెల్లడించారు. మరోవైపు ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. జ్ఞానవాపి కాంప్లెక్స్ చుట్టూ సిబ్బందిని మోహరించారు.

**‘హైకోర్టుకు వెళ్లండి’**

పూజలు చేసుకునేందుకు వారణాసి జిల్లా కోర్టు అనుమతి మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ జ్ఞానవాపి మసీదు కమిటీ గురువారం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అత్యవసర విచారణ చేపట్టాలని అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ తరఫు న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానం రిజిస్ట్రార్‌ను కోరారు. అయితే ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించినట్లు రిజిస్ట్రార్ వారికి తెలిపారు.

# మామూలు ఛీటింగ్ కాదు..

## - వర్క్‌ఫ్రమ్ హెూం స్కీం అంటూ రూ.158 కోట్లు దోపిడీ




బెంగళూరు : కోవిడ్ మహమ్మారి వల్ల వర్క్ ఫ్రం హెూం అనే ఆప్షన్ ప్రపంచ వ్యాప్తంగా ఫుల్ పాపులర్ అయింది. దీనిని అదనుగా చేసుకొని కొందరు కేటుగాళ్లు జనాలను మోసం చేస్తూ కోట్ల రూపాయిలు దండుకుంటున్నారు. సాఫ్ట్ వేర్ రంగానికి చెందినవారు చాలా మట్టుకు అలవాటైపోయారని.. ఆ విధానానికి స్వస్తి చెప్పి ఆఫీసులకు రమ్మని చెబుతున్నా ఆసక్తిచూపించేవారు తక్కువవుతున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఇదే అదనుగా వర్క్ ఫ్రం హెూం జాబ్స్ అంటూ ఆఫర్ చేసి నిరుద్యోగులకు కుచ్చు టోపీ పెట్టింది ఒక పెద్ద గ్యాంగ్. . . వర్క్ ఫ్రమ్ హెూమ్ ఆప్షన్ తో ఇంటి నుంచి పని చెయ్యడానికి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసం చేసిన ఖతర్నాక్ ముఠాను బెంగళూరు సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ అబ్దుల్ అహమ్మద్ నేతృత్వంలో బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు పెద్దఎత్తున దాడులు చేశారు. తెలంగాణకు చెందిన ముగ్గురు నిందితులు హైదరాబాద్ నుంచి, మహారాష్ట్రకు చెందిన ఇద్దరు, ఇతర రాష్ట్రాల నుంచి మొత్తం 11 మంది బెంగళూరు చేరుకుని వర్క్ ఫ్రమ్ హెూమ్ చీటింగ్ దందా నిర్వహిస్తున్నారని పోలీసు అధికారులు తెలిపారు.

బెంగళూరులోని ఒక గ్యాంగ్ భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడింది. ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో ఈ విషయంపై ఫిర్యాదులు రావడం.. బెంగళూరు సైబర్ క్రైం పోలీసులు రంగంలోకి దిగడం.. వీరికోసం గాలింపు చేపట్టడంతో ఈ బ్యాచ్ పోలీసులకు పట్టుబడింది. ఈ సందర్భంగా వారి చేతిలో మోసపోయిన వారి లిస్ట్, వారి ద్వారా వీరు సంపాదించిన సొమ్ము చూసిన వారికి ఒక్కసారిగా దిమ్మతిరిగిందని అంటున్నారు. ఆ స్థాయిలో వీరి దందా కొనసాగిందని చెబుతున్నారు.

బెంగళూరు సైబర్ క్రైం పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి మోసగాళ్లను పట్టుకున్నారు. ఈ ఆపరేషన్ లో మొత్తం పదకొండు మందిని అరెస్టు చేశారని తెలుస్తుంది. అరెస్టు అయిన వారిలో తెలంగాణ, మహారాష్ట్ర సహా అనేక రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారని తెలుస్తుంది. వీరంతా ఇప్పటివరకూ సుమారు 2,143 మందిని మోసం చేశారని అంటున్నారు.. కేసు విచారణ కొనసాగుతోందని బెంగళూరు సైబర్ క్రైం, సీసీబీ పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో బెంగళూరుకు చెందిన అమీర్ సోహైల్, ఇనాయత్ ఖాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అబ్బాస్ అలీ, నయాజ్, ఆదిల్ ఉన్నారు., ముంబైకి చెందిన మిథున్ మనీష్ షా, నైనా రాజ్, సతీష్ మరియు మిహిర్ శశికాంత్ షా. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారు తెలిపారు.

నిందితుల నుంచి 11 మొబైల్ ఫోన్లు, 2 ల్యాప్ టాప్ లు, 15 సిం కార్డులు, 3 బ్యాంక్ చెక్ బుక్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సమాచారం. ఇదే సమయంలో... ఇప్పటివరకు 2,143 ఖాతాల నుంచి రూ. 158 కోట్లా 94 లక్షలకు పైగా వారి అకౌంట్లకు బదిలీ చేశారని అధికారుల విచారణలో వెలుగు చూసిందని తెలుస్తుంది. ఈ క్రమంలో ప్రస్తుతం 30 ఖాతాలను సీజ్ చేసిన పోలీసులు రూ. 62 లక్షల 83 వేల రూపాయల నగదును జప్తు చేశారు.

ఇంట్లో కూర్చొని వర్క్ ఫ్రమ్ తో డబ్బు సంపాదించాలనే కోరిక ఉండే యువతీ యువకులను సంప్రదించి మొదట కొంత డబ్బు ఇవ్వాలని సూచించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా లింక్ పంపి నగదు వారి అకౌంట్లకు బదిలీ చేసుకున్నారు. అదేవిధంగా ఖతర్నాక్ గ్యాంగ్ వేల మందిని మోసం చేసింది. ఈసారి సైబర్ క్రైమ్ పోలీసుల చేతికి చిక్కింది. సైబర్ మోసగాళ్లు కర్ణాటకలోని ఈ రాష్ట్రం వెలుపల నుండి వచ్చి బెంగళూరు నగరంలో నివసిస్తున్నారని పోలీసు అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ జాబ్ పేరుతో మోసం చేసి పని ఇప్పిస్తానని నమ్మించి వారి వద్ద డబ్బులు తీసుకుని మోసం చేశారు. సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి మోసగాళ్లను పట్టుకోవడంలో విజయం సాధించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం పదకొండు మందిని అరెస్టు చేశారు.

**దందా ఎలా సాగిందంటే...**

ఇంట్లో కూర్చొని ప్రతినెల వేల రూపాయలు సంపాదించడానికి చక్కటి అవకాశం ఇస్తామని ప్రజలను పలు రకాలుగా నమ్మించి మోసం చేసి వారి నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారని పోలీసు అధికారులు తెలిపారు. పార్ట్ టైమ్, వర్క్ ఫ్రమ్ జాబ్స్ కోసం వెతుకుతున్న యువతీ యువకులను లక్ష్యంగా చేసుకున్న నిందితులు పక్కాప్లాన్ తో వారిని ముగ్గులోకి దింపుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో సహా సోషల్ మీడియాలో పలు అకౌంట్లలో నిరుద్యోగులకు గాలం వేశారు. ఇంట్లో ఉండే మీరు ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పిస్తామని సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చి వారిని వలలో వేసుకుంటున్నారు. ఈ ప్రచారంతో పాటు రద్దీగా ఉన్న కాలేజీల వద్ద, బస్ స్టేషన్ గోడలపైనా పోస్టర్లు అతికించారు. ఇంట్లో కూర్చొని ప్రతినెల వేల రూపాయలు సంపాదించడానికి చక్కటి అవకాశం ఇస్తామని నమ్మించి మోసం చేసి వారి నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారని తెలుస్తుంది. ఇలా వీలైనంత ఎక్కువగా ప్రచారం చేస్తూ.. ఆకర్షితులైన వారిని జాగ్రత్తగా డీల్ చేస్తూ.. వారి నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూల్ చేసి.. అనంతరం వారితో కాంటాక్ట్ కట్ చేసేవారని తమ విచారణలో నిందితులు వెల్లడించారని పోలీసులు తెలిపారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

- ఫిబ్రవరి 12న జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల,అంగన్ వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ
- 1నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి మాత్రలు తప్పనిసరిగా వేయించాలి
- నులిపురుగుల నివారణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష

పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజా కలం ప్రతినిధి)నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,1నుంచి19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నులిపురుగుల నివారణకు సంబంధిత అధికారులతో సమీక్షించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్త హీనతతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని,వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు.నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని,దీని పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులు అందించాలని అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఫిబ్రవరి 12న జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు,అంగన్ వాడి కేంద్రాలలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీచేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని 706 అంగన్ వాడి కేంద్రాలు,ప్రభుత్వ, ఎయిడెడ్,ప్రైవేట్ పాఠశాలలో,జూనియర్ కళాశాలలో,జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 2,41,721 మంది 1 నుండి19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు.జిల్లాలో మొత్తం 2,65,893 (10 శాతం బఫర్ స్టాక్) నులి పురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నా మని,జిల్లాలోని ఆశా వర్కర్లు,అంగన్ వాడి టీచర్లు,ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యా యులు,ఇతర సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు.ఫిబ్రవరి 12 నాడు అనారోగ్య కారణాలు,వివిధ ఇతర కారణాల వల్ల మాత్రలు వేసుకోని విద్యార్థులకు



తప్పనిసరిగా ఫిబ్రవరి 19 నాడు అందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు,కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఫిబ్రవరి 12న హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని,పాఠశాలలకు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ,మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.డాక్టర్ కృపా బాయ్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్,డాక్టర్ రవి సింగ్,వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు,జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే.రంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్లు,డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### కవులు, కళాకారులను గుర్తించి గౌరవించే ప్రభుత్వం

## పది కాలాలపాటు కళకళ లాడుతు ఉండాలి

మధిర ఫిబ్రవరి 1 (ప్రజాకలం న్యూస్ ) కళారంగానికి గద్దర్ పేరు మీద ప్రతిష్టాత్మక పురస్కారాలు ప్రకటించడం వల్ల తెలంగాణలో కళారంగవికాసానికి, ప్రోత్సాహానికి




ప్రభుత్వం కళా హృదయంతో స్పందించిందని, కళలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియ చేసిందని రంగస్థల కళాకారుడు, దర్శకుడు, రచయిత, నటుడు డాక్టర్ నిభానపూడి సుబ్బరాజు ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ నిర్ణయంలో కీలక ఆలోచన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి వర్యులు, విద్యుత్ మరియు ఆర్థిక ప్రణాళిక మంత్రిత్వ మహోదయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కళాకారులు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.సినిమా రంగంతో పాటుగా ఈ పురస్కారాలు నాటక రంగానికి కూడా దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కవులు కళాకారులను గుర్తించి గౌరవించే ప్రభుత్వం పది కాలాలపాటు కళకలళడుతూ ఉంటుందని, కళ వికాసం వల్ల వినోదంతో పాటు విజ్ఞానం, సామాజిక బాధ్యత సమాజంలో అందరికీ అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్



రుద్రంగి, పిబ్రవరి 01, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ గురువారం తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలని అన్నారు. పౌష్టికాహార పదార్థాలతో పాటుగా వంటకాలను రుచికరంగా వండాలని సూచించారు. సర్పంచ్ పదవి ముగింపు సందర్భముగా మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపద్యాయులు కామిడి సమ్మిరెడ్డి, ఉపాధ్యాయురాలు ఎంగాల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో రుద్రంగి ప్రదాన రహదారి



రుద్రంగి, పిబ్రవరి 01, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రదాన రహదారి సెంట్రల్ లైటింగ్ వెలుతురు లేక రాత్రి పూట అంతా చీకటి మయమవుతుంది. ఇటీవల రోడ్డు విస్తరణ పనులు జరుగడంతో సెంట్రల్ లైటింగ్ కోరకు అమర్చిన కేబుల్ తెగిపోగవడంతో లైటింగ్ వెలుతురు ఆగిపోగా రాత్రి సమయంలో ప్రయాణికులకు, స్థానికులకు ఇబ్బందిగా మారింది. చీకటి సమయంలో వచ్చిపోయే వాహనాలు కనపడంలేదని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రోడ్డు విస్తరణ పనులు ముగిసి నెల గడుస్తున్న సెంట్రల్ లైటింగ్ కు మరమ్మత్తులు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే సెంట్రల్ లైటింగ్ కు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా

## విధులు నిర్వహించాలి

### - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

### - పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న అప్స్‌ల శిక్షణ




జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి1,(ప్రజా కలం) మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో లో పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న ఐసీజెఎస్, టీఎస్ సీఓపి, సిసిటిఎన్ఎస్, అప్లికేషన్లల కు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేసేటప్పుడు ఇంటరాగేషన్ రిపోర్ట్ నందు నిందితుల యొక్క పూర్తి వివరాలు సేకరించి సిసిటిఎన్ఎస్ ప్రాజెక్ట్ లో ఎంట్రీ చేయాలని ఎంట్రీ చేసేటప్పుడు నిందితుల యొక్క క్వాలిటీ డాటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ యొక్క డాటా బేస్ ద్వారా ఎన్నో కేసులు చేదించవచ్చని తెలిపారు. రాబోవు తరాల వారికి డాటా ఎంతో ముఖ్యమని ఏ చిన్న తప్పిదం లేకుండా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీసు శాఖలో సాంకేతిక వ్యవస్థ కీలక భాగంగా ఉందని, ఎప్పటికపుడు వివరాలు ఆన్లైన్ లో సరైన విధంగా నమోదు చేస్తూ మరింత పటిష్టమైన వ్యవస్థ రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వృత్తి నైపుణ్యం లో రోజువారీ పురోగతి సాధించాలిని అన్నారు.అనంతరం ఐసీజెఎస్, టీఎస్ సీఓపి, సిసిటిఎన్ఎస్, అప్లికేషన్ల పనితిరు కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐటీ కోర్ సిబ్బంది అదికారులకు వివరించారు.ఈ యొక్క శిక్షణ కార్యక్రమం లో అదనపు ఎస్పీ ప్రభాకర రావు,డీఎస్పీలు రవీంధ్ర కుమార్,రవీంద్ర రెడ్డి సిఐ లు ఎస్సై లు, డీసీఆర్బీ ,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

### గద్వాల నుండి వనపర్తి మీదుగా డోర్నకల్ వరకు

# రైల్వే లైన్ సర్వే క్లియర్

### - ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ ఫిబ్రవరి 1/ ప్రజాకలం న్యూస్ : వనపర్తి జిల్లా లో నెరవేరబోతున్న వనపర్తి ప్రజల చిరకాల ఆకాంక్ష గద్వాల నుండి డోర్నకల్ కు కొత్త రైల్వే లైను చేపట్టడానికి లైన్ క్లియర్ అయిందని విలేకరుల సమావేశంలో తెలియజేసిన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి. వనపర్తి ప్రజల చిరకాల కోరిక గద్వాల్ టు మాచర్ల రైల్వేలైను గద్వాల్ నుండి ఆరేపల్లి కడుకుంట్ల వనపర్తి గోపాల్పేట నాగర్ కర్నూల్ కల్వకుర్తి దేవరకొండ మీదుగా డోర్నకల్ వరకు 296 కిలోమీటర్లు భూమి సర్వే పూర్తయింది.
అదేవిధంగా కల్వకుర్తి నుండి మాచర్ల వరకు 192 కిలోమీటర్ల రైల్వే లైను మరొక రూటు ఈ కుట్ల వలన మన వనపర్తి నియోజకవర్గ చిరకాల వాంఛ నెరవేరడం రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి రిప్రజెంటేషన్ త్వరలోనే ఇవ్వబోతున్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి పైన ఉన్న మక్కువతో ఈ యొక్క రైల్వే లైన్ కు కృషి చేస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు అలాగే సర్వే నిర్వహించిన రైల్వే అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. అని వనపర్తి పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనలో తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, పిసిసి డెలికేటెడ్ శంకర్ ప్రసాద్, మాజీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, పిసిసి సభ్యులు కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిలే రాములు, ఐ సత్య రెడ్డి, రాష్ట్రమైనా టీ నాయకులు అత్తరు రెహమాన్ , కమిటీ చైర్మన్ నందిమల్ల యాదయ్య,చీర్ల జనార్ధన్ , కౌన్సిలర్ పద్మ పరశురాం, దాసరాజు భాస్కర్ బాబా అబ్దుల్లా రాగి అక్షయ్ వెంకటేశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, వేణయ్య చారి, ధ్యారా పోగు విజయ్ దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు గంజాయి రమేష్ ఎసి సేల్ కొంకి వెంకటేష్,ఎస్టీ సేల్ రాష్ట్ర కార్యదర్శి దేవిజా నాయక్ రాగి వేణు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు,మండల అధ్యక్షులు నారాయణవిజయవర్ధన్ రెడ్డి, పెంటయ్య యాదవ్ మధుసూదన్ రెడ్డి విజయకుమార్, ఎండి బాబా, ఏఐపిసీ కోఆర్డినేటర్ నాగార్జున, జానంపేట నాగరాజు మెంటపల్లి ధర్మారెడ్డి, నాగిరెడ్డి,చిట్టెమ్మ, జయమ్మ, మసికొండ, మహేష్, 21వ వార్డు అధ్యక్షులు డి.విజయబాబు డి.శివశంకర్ డి.శివ, అబ్దుల్లా నందిమల్ల సందీప్ యాదవ్, క్యామ బాల్రాజ్ వాసా నాగేశ్వర్ ప్రభాకర్ రెడ్డి గట్టు మన్యం శ్రీనివాసులు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ఎం దేవన్న యాదవ్ చంద్రశేఖర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు....

### బిజెపి కార్యాలయంలో గాం చలో అభియాన్

# ప్రధాని పథకాలు ప్రతి ఇంటికి చేరాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి/ ఫిబ్రవరి 1 / ప్రజాకలం న్యూస్ : గురువారం వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో గాం చలోఅభియాన్ కార్యక్రమంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలోకార్యక్రమం జరిగింది. నరేంద్ర మోడీ ప్రధాని పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు డి నారాయణ గాం చలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని దేశంలో ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ పథకాలు చేరుతాయని. మరి అదే విధంగా రాబోయే కాలంలో మూడవసారి దేశ ప్రధాని కావడానికి ప్రజలు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ తప్పుడు హామీలు ఇచ్చి గద్దెకింది ప్రజా పాలన పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు పెద్ద ఎత్తున గుణపాఠం చెప్పాలని. నిర్ణయించుకున్నారు మోసం చేసినా తగిన గుణపాఠం తెలపాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇవ్వడం జరిగింది. ఇంతవరకు ఒక్క హామీ కూడా కరెక్టుగా నెరవేర్చలేదు అందుకే రెండు నెలల ప్రజలు విస్కీ పోయినారు రాబోయే కాలంలో పార్లమెంటులో 400 పైచిలుకు ఎంపీ సీట్లు గెలుస్తుందని పిలుపునివ్వడం జరిగింది.వనపర్తి పట్టణంలో రాజీవ్ చౌరస్తాలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లోక జననాయకుడు శ్రీ కర్పూరి ఠాకూర్ కి భారతరత్న అవార్డు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ పట్టణ కమిటీ తరఫున పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ బలహీన బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం బీసీల కోసం నిరంతరం కృషి చేసినటువంటి సేవ చేసినటువంటి బీసీ నాయకుడైన శ్రీ కర్పూరి ఠాకూర్ కి భారతరత్న అవార్డు ఇవ్వడం సంతోషదాయకమన్నారు.దేశంలో అణగారిన కులాలకు చెంది నటువంటి దేశ సేవ చేసినటువంటి వాళ్లని గుర్తించి పద్మశ్రీ పద్మ విభీషణ్ భారతరత్న అవార్డు ఇవ్వడం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలోవనపర్తి పట్టణగాం చలో అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం,ఇన్చార్జిగా చిత్తారి ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్, రాజశేఖర్ గౌడ్,మోహన్ సాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉర్ల బాబురావు, సామెల్ రాములు, రఘు, పాల్గొన్నారు వనపర్తి , బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సీతారాములు, బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు అశ్విని శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు నందకుమార్, సుగురు రాములు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రమేష్, మాట్లాడుతూ వెనుకబడిన కులాలను చెంది నటువంటి నాయి బ్రాహ్మణ కులానికి చెందినటువంటి కర్పూరి ఠాగూర్ సేవలను గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షులు మోహన్ మోడీ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు పట్టణ నాయకులు అందరూ మోడీ ప్రభుత్వాన్ని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న బిజెపి జిల్లా నాయకులు గోవింద్ డాక్టర్ శ్రీనివాసులు వివిధ మండలాలకు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది..

## టి జి యు ఎస్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి




జగిత్యాల ప్రతినిధి,ఫిబ్రవరి1,(ప్రజా కలం) జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ.జీ.యు.యస్ డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించినట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూనావత్ రాజు ,జరుపుల గోవింద్ లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం పక్షాన ఎమ్మెల్సీ కి ప్రాతినిధ్యం సమర్పించినట్లు ఈ ప్రాతినిధ్యం లో ఫిబ్రవరి-15 గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి ఈ జయంతి నిర్వహణకు నిధులు పెంచాలని, మల్లాపూర్ లో గల మినీ గురుకులం పాఠశాల ను 5,వ తరగతి నుండి 10,వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయగలరని, రాష్ట్రంలో పాఠశాలలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయగలరని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భూక్య సరళ సురేందర్ నాయక్, నగవత్ బాలు నాయక్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ, సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు భూక్య గోవింద్ నాయక్, రాష్ట్ర టీ.యన్. జి.ఓ నేత హరి అశోక్ కుమార్, ఏఈఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూక్య సురేందర్ నాయక్, టౌన్ ప్రెసిడెంట్ ప్రకాష్ నాయక్, సర్పంచ్ ఆకుల రాజిరెడ్డి, యండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులపై ఆర్థిక అదనపు పన్నులను తగ్గించాలి

### - కాంటెస్టడ్ ఎమ్మెల్యే దయానంద్



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ ఫిబ్రవరి 1 / ప్రజా కలం న్యూస్ :వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల అధిక ధరలపై దృష్టి సాగించాలని తెలిపారు.నిత్యా వసర ధరలు అధికం కావడం వల్లసామాన్య ప్రజలు నిరుపేదలు ఇబందులకు గురవుతున్నారు. ఈ మధ్య కాలం లో జి ఎస్ టీ. పేరిట అదనపు నగదు వసూలకు కొంతమంది వ్యాపారులకు ఇష్టా రాజ్యం గా మారింది అన్నారు. ప్రజలకు నాణ్యపైన దినసరి నిత్యవసర వస్తువులపై అధికారుల పర్యవేషణ ఉండాలని ప్రజల ఆరోగ్యం పై అందరూ బాధ్యతయుతం గా ఉండాలని తెలిపారు...

### కాంగ్రెస్ పార్టీ ప్రమాద బీమా రెండు లక్షల

## చెక్కును అందజేసిన డాక్టర్ జి చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి / బుద్దారం / ఫిబ్రవరి 1 / ప్రజాకలం న్యూస్ : గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన తోల శ్రీహరిఆక్సిడెంట్ జరిగి మరణించడం జరిగింది. శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల సభ్యత్వం తీసుకొని,కాంగ్రెస్ పార్టీలో పని చేయడం జరిగిందని వారి మరణాంతరం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ ద్వారా200.000/- రెండు లక్షలరూపాయలను వారి తండ్రికి వెంకటయ్య కి వారి స్వగ్రామానికి వెళ్లి డాక్టర్ జి చిన్నారెడ్డి ఏఐసిసి కార్యదర్శి టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వారికి అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇస్తూ వారికి మన ధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కిరణ్ కుమార్ దిలీప్ కుమార్ యాదవ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

## మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి


### - ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ ఫిబ్రవరి 1/ ప్రజా కలం న్యూస్:గురువారం వనపర్తి జిల్లా టౌన్ లో బాలయ్య కొడుకు అకస్మాత్తుగా చనిపోయిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అండగా ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాయకులు కిరణ్ కుమార్ కోకి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులను

### మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి / కొత్తకోట/ ఫిబ్రవరి 1/ ప్రజా కలం న్యూస్ : గురువారం కొత్తకోటలో శ్రీశ్రీశ్రీ రామ్మోహన్ స్వామి శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కలిసినారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్ కొత్తకోట కాంగ్రెస్ నాయకులు కృష్ణ రెడ్డి, డాక్టర్ పీజేబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఏం దేవన్న యాదవ్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

### ప్రతిపక్ష నాయకుడుగా బాధ్యతలు

### చేపట్టిన కెసిఆర్‌కి శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి / ఫిబ్రవరి 1 / ప్రజా కలం న్యూస్ :గురువారం శాసనసభా



కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి కె.సి.అర్ కి అసెంబ్లీ స్పీకర్ ఎదుట ఎం.ఎల్. ఎ గా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ప్రతిపక్ష నాయకుడుగా భాద్యతలు స్వీకరించి తన కార్యాలయం లో ఎం.ఎల్. ఎలు, ఎం.ఎల్.సి ల సమావేశములో పాల్గొని వారికి దిశా నిర్దేశం చేశారు.ప్రజలు మనకు నిర్మాణాత్మక ప్రతిపక్ష బాధ్యత ఇచ్చారని ప్రజా సమస్యలపై ఎప్పటికీ అప్పుడు ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి కె.సి.అర్ కి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు..

# హామీల అమలు ఈజీ కాదు

ప్రజాకలం
శుక్రవారం, ఫిబ్రవరి 2, 2024

## నాడు అయోధ్య నేడు జ్ఞానవాపి

ప్రస్తుతం జ్ఞాన వాపి కేసు విషయంలోనూ అలాంటి పరిణామాలు జరుగుతున్నాయని.. త్వరలో ఇక్కడ కూడా అయోధ్య లాంటి నిర్మాణాన్ని చూస్తామని.. కాశీ విశ్వనాథుడి కోసం నంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నదని హిందూ సంఘాలు అంటున్నాయి ఇప్పటికే అయోధ్య లో రామ మందిరం నిర్మాణమైంది. బాల రాముడు ప్రాణ ప్రతిష్ట చేసుకున్నాడు. ఇది మరవకముందే మరో వివాదాస్పద మసీదు జ్ఞానవాపి కేసు విషయంలో బుధవారం సంచలనం నమోదయింది. ఈ మసీదుకు సంబంధించి హిందూ సంఘాలు చెబుతున్నట్టే కోర్టు తీర్పు ఇవ్వడం సంచలనం కలిగిస్తోంది. ఇదివరకే ఏఎస్ఐ సర్వే నివేదికలో ఆశ్చర్యపోయే నిజాలు బయటికి వచ్చాయి. తాజాగా జ్ఞానవాపీ మసీదులో హిందువులు పూజలు చేసుకోవచ్చని బుధవారం వారణాసి కోర్టు తీర్పు ఇవ్వడంతో ఒక్కసారిగా సంచలనం నమోదయింది. అంతేకాదు ఆ మసీదులో పూజలకు వెంటనే ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించడం విశేషం. ఇప్పటివరకు సీజ్ చేసిన పది సెల్లార్లలో హిందూ దేవతలకు సంబంధించిన ప్రతిమలకు పూజలు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొంది.వారణాసి కోర్టు తీర్పు నేపథ్యంలో పూజలు ప్రారంభిస్తామని కాశి విశ్వనాథ్ ట్రస్ట్ ప్రకటించింది. కోర్టు తీర్పు నేపథ్యంలో హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఈ కేసు పై స్పందించారు. "కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. వారణాసి కోర్టు అత్యంత చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది.. ఇది హిందువులకు శుభదినం." అని పేర్కొన్నారు. ప్రభుత్వ సమ్మతి కోసం తాము ఆర్డర్ కాపీని జిల్లా మెజిస్ట్రేట్ కి పంపామని వివరించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో ఏడు రోజుల్లో పూజలు ప్రారంభమవుతాయని.. అక్కడ సెల్లార్లలో ఏర్పాటు చేసిన హిందూ ప్రతిమలకు సంబంధించి ఎలా పూజలు చేయాలో కాశి విశ్వనాథ ఆలయ ట్రస్ట్ నిర్ణయిస్తుందని ఆయన ప్రకటించారు. న్యాయ పోరాటం కూడా తుది దశకు చేరుకుందని, తప్పకుండా విజయం సాధిస్తామనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు నేపథ్యంలో కాశీ విశ్వనాథ ఆలయాన్ని ఎవరైనా సందర్శించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.. ఈ కేసు వ్యాస్ కుటుంబానికి సంబంధించింది. 1993 వరకు నేల మాలిగ లో వారు పూజలు చేసేవారు. అయితే గతంలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో అక్కడ పూజలు నిలిపివేతకు గురయ్యాయి. అప్పట్లో ఆందోళనలు చేసినప్పటికీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా కోర్టు ఇచ్చిన తీర్పుతో తిరిగి పూజలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హిందువుల్లో సంబరాలు మిన్నంటుతున్నాయి.ఇక వారణాసి కోర్టు తీర్పు నేపథ్యంలో.. దానిని హైకోర్టులో సవాల్ చేస్తామని జ్ఞానవాపి మసీద్ కమిటీ ప్రకటించింది. అంతేకాదు జిల్లా కోర్టు ఆదేశాలను అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేస్తామని అంజుమన్ ఇంతే జామియా మసీద్ కమిటీ ప్రకటించింది. అదే దీనిని వ్యతిరేకిస్తూ హిందువుల తరపున న్యాయవాది విష్ణు జైన్ అలహాబాద్ హైకోర్టు ముందు తమ వాదనలు వినిపించాలని కేవియట్ దాఖలు చేస్తారని తెలుస్తోంది. మరోవైపు జ్ఞాన వాపి మసీదు కేసులో తదుపరి విచారణను వారణాసి కోర్టు ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. కాగా జ్ఞాన వాపి కేసు కు సంబంధించి వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును హిందూ సంఘాలు అయోధ్యతో పోల్చుతున్నాయి. అయోధ్య విషయంలో రామ మందిరం నిర్మాణానికి సంబంధించి అంతకుముందు కూడా కోర్టు ఇలాగే తీర్పు ఇచ్చిందని.. ఆ తర్వాత హిందూ సంఘాలు, హిందూ సంఘాల తరపున న్యాయవాది వాస్తవాలను వివరించడంలో కోర్టును ఒప్పించగలిగారని.. దానివల్ల అయోధ్య వివాదానికి తెరపడిందని.. ప్రస్తుతం జ్ఞాన వాపి కేసు విషయంలోనూ అలాంటి పరిణామాలు జరుగుతున్నాయని.. త్వరలో ఇక్కడ కూడా అయోధ్య లాంటి నిర్మాణాన్ని చూస్తామని.. కాశీ విశ్వనాథుడి కోసం నంది ఆత్రుతగా ఎదురు చూస్తున్నదని హిందూ సంఘాలు అంటున్నాయి.



మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీ తెగించి కొట్లాడుతుందని తెలిపారు. గురువారం ఆయన శాసనసభ స్పీకర్ కార్యాలయంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. కేసీఆర్‌తో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రమాణం చేయించారు. అనంతరం అసెంబ్లీ లాబీల్లో పార్టీ నేతలందరినీ కేసీఆర్ కలిశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కేసీఆర్ బంజారాహిల్స్ నందినగర్ నివాసానికి వెళ్లారు. అక్కడ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలతో కలిసి భోజనం చేశారు. అనంతరం అందరితో సమావేశమయ్యారు. దేశ రాజకీయాలు, రాబోయే పార్లమెంట్ ఎన్నికలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తదితర అంశాలపై చర్చించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

**బడ్జెట్ సమావేశాలపై దృష్టిపెట్టండి**

త్వరలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై దృష్టిపెట్టాలని కేసీఆర్ సూచించినట్టు సమాచారం. ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారెంటీల అమలుకు అవసరమయ్యే నిధులు సమకూర్చుకోవడం పెద్ద టాస్క్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు రూపాయి రూపాయి లెక్క చూసుకొని ఖర్చుచేశామని, ఆదాయం పెంచడంపై సమగ్రంగా కార్యాచరణ రూపొందించి అమలుచేశామని గుర్తుచేసుకున్నారు.

రాబోయే 4-5 నెలలు వేచి చూడాలని, కాంగ్రెస్ తన కార్యాచరణను ఎలా అమలు చేస్తుందో చూసి ప్రజాక్షేత్రంలో వారి డొల్లతనాన్ని బయటపెట్టాలని సూచించారు. ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ కీలకమైన పాత్ర పోషించబోతున్నదని, ప్రజాసమస్యలపై పోరాటం చేద్దామని దిశానిర్దేశం చేశారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజలతో ఉండటమే పార్టీ లక్ష్యమని స్పష్టంచేశారు. త్వరలోనే పార్టీ కార్యాలయానికి వస్తానని, అందరితో సమావేశాలు పెట్టుకుందామని చెప్పారు.

రాజకీయాల్లో ఆశావాహ దృక్పథంతో ఉండాలని, మంచిరోజులు వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏమైనా పనులుంటే బాజాప్తా వెళ్లి కలవాలని, అపోహలకు తావివ్వకుండా చూసుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలా? ఎలాంటి వైఖరి అవలంబించాలి? అనే అంశాలపై చర్చిద్దామని, మంచి స్థానాలు సంపాదించుకునే దిశగా పనిచేద్దామని చెప్పారు.

భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కార్యాచరణ, అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు సూచనలు చేశారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పదేళ్ల పాలన సాగించామని, భారాస మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుతుం దన్నారు. ఓటమితో నిరుత్సాహం, భయపడాల్సిన అవసరం లేదన్నారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించాలన్న కేంద్రం ప్రతిపాదనలపై పార్టీ ఎంపీలతో కేసీఆర్ చర్చించారు. ఈ అంశంపై ఉభయ సభల్లో నిరసన తెలపాలని, కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రిని కలిసి పార్టీ వైఖరిని స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ''కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఉండదా అనేది వాళ్ల చేతుల్లోనే ఉంది. ప్రతిపక్ష పాత్రను సమర్థంగా నిర్వహిద్దాం. సీఎంను భారాస ఎమ్మెల్యేలు కలవాలనుకుంటే సమాచారం ఇచ్చి కలవండి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో గట్టిగా పోరాడుదాం. అందరితో చర్చించాకే మంచి అభ్యర్థులను ప్రకటిస్తాం" అని కేసీఆర్ తెలిపారు.

**పొరపాటున కూడా ఇలా చేయొద్దు.. ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచన:**

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు గురువారం నాడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచనలు, సలహాలు ఇచ్చారు.

**టైమ్ ఇద్దాం.. కాస్త ఓపిక!**

'ప్రతిపక్షంలో ఉన్నామని ఎవరు అధైర్యపడొద్దు. అందరూ ధైర్యంగా ఉండండి. ప్రతిపక్షంలో ఉండటం తప్పేమీ కాదు. కాంగ్రెస్ నేతల ట్రాప్‌లో ఎమ్మెల్యేలెవరూ పడొద్దు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలి. మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిని కలిసినా మీ వ్యక్తిత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం జరుగుతుంది. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రజల సమక్షంలోనే మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వండి. మనకు తొందరలేదు కాంగ్రెస్‌కు తగిన సమయం ఇద్దాం. మనం పెద్దగా తిట్టాల్సిన అవసరం లేదు.

**వాళ్లను వాళ్లే తిట్టుకుంటారు.. వాళ్లే దిగిపోతారు.**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం అంత సులువు కాదు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు సిద్ధం కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ప్రజల నుంచే వ్యతిరేకత వస్తుంది. ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం కోల్పోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కు దక్కుతుంది' ఎమ్మెల్యేలు, ఎంపీలకు కేసీఆర్ సూచించారు.

**ఆ విషయంపై పార్లమెంట్‌లో ఆందోళన చేపట్టాలి**


కృష్ణా నదిపై ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధికి ఇవ్వాలన్న కేంద్రం ప్రతిపాదనలపై కేసీఆర్.. ఎంపీలతో చర్చించారు. ఈ విషయంపై ఢిల్లీలో ఆందోళన చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో పార్లమెంట్ ఉభయ సభల్లో ఎంపీలు ఆందోళన చేపట్టాలని కేసీఆర్ సూచించారు. అలాగే కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కలిసి పార్టీ తరపున నిరసన తెలియజేసి, వినతి ఇవ్వాలని ఎంపీలకు చెప్పారు. రేపు(శుక్రవారం) పార్లమెంట్ సమావేశాల సమయంలో ఆందోళనకు ఎంపీలు సిద్ధం కావాలని కేసీఆర్ ఆదేశించారు.

## ఒక్క మహిళ.. రూ.లక్ష కోట్ల మోసం

### : వియత్నాంను కుదిపేస్తున్న కేసు


హనోయి: వియత్నాంలో వందల కోట్ల డాలర్ల మోసం బయటపడింది. రియల్ ఎస్టేట్ టైకూన్‌గా పేరొందిన ఓ మహిళ ఏకంగా 12.5 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.లక్ష కోట్లకు పైమాటే) మేర ప్రజల సొమ్మును కాజేసింది. దీంతో వేలాదిమంది బాధితులు లబోదిబోమంటున్నారు.

వియత్నాంలోని ప్రముఖ ప్రాపర్టీ డెవలపర్ వాన్ తిన్హ్ పాట్ అనే కంపెనీ ఛైర్‌పర్సన్ ట్రుయాంగ్ మైలాన్‌కు స్థానిక సైగాన్ కమర్షియల్ బ్యాంకులో దాదాపు 90శాతం వాటా ఉంది. గత కొన్నేళ్లుగా ఈ బ్యాంకులో ఆమె మోసాలకు పాల్పడ్డారు. నకిలీ లోన్ అప్లికేషన్లు పెట్టి కోట్ల మేర డబ్బులు తీసుకున్నారు. తిరిగి చెల్లించకపోవడంతో ఆ బ్యాంకు కార్యకలాపాలు నిలిచిపోయే పరిస్థితి. దీంతో అందులో డబ్బులు దాచుకున్న దాదాపు 42వేల మందిపై ఈ ప్రభావం పడింది. 2018 నుంచి 2022 మధ్య లాన్.. ఇలా 916 నకిలీ దరఖాస్తులు సృష్టించి బ్యాంకు నుంచి 304 ట్రిలియన్ డాంగ్ (వియత్నాం కరెన్సీ)లు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. అంటే 12.5 బిలియన్ డాలర్లకు పైమాటే. 2019-22 మధ్య ఆమె డ్రైవర్ బ్యాంకు హెడ్‌క్వార్టర్స్ నుంచి 4.4 బిలియన్ డాలర్ల నగదును లాన్ నివాసానికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. 2022లో కుంభకోణం బయటపడగా ఆ ఏడాది అక్టోబరులో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. నాటి నుంచి బ్యాంకు బాండ్ హోల్డర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబ్బులు విత్‌డ్రా చేసుకోలేకపోవడంతో పాటు కనీసం వడ్డీ కూడా అందుకోవట్లేదు. దీంతో వందలాది మంది బాధితులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసులో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కుంభకోణంలో లాన్‌తో పాటు 85 మందిపై కేసు నమోదైంది. ఇందులో బ్యాంకు మాజీ ఎగ్జిక్యూటివ్‌లు, ప్రభుత్వ మాజీ అధికారులు కూడా ఉన్నారట.




**ఆమె ఆస్తి.. దేశ జీడీపీలో 3శాతం**

హాంకాంగ్‌కు చెందిన ఓ పెద్ద వ్యాపారవేత్తను లాన్ వివాహం చేసుకున్నారు. ఈమెకు చెందిన వాన్ తిన్హ్ కంపెనీకి దేశవ్యాప్తంగా లగ్జరీ హోటళ్లు, అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో ఈ కంపెనీ పెట్టుబడులు పెట్టింది. ఆమె సంపద విలువ 2022 నాటికి దేశ జీడీపీలో 3శాతం ఉంటుందని అంచనా.



## రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు కష్టాలు తప్పవు : లక్ష్మీపార్వతి

సూర్యాపేట : రాజకీయ పరిణతి, అనుభవంలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపాలనలో ప్రజలకు కష్టాలు తప్పవని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ లక్ష్మీపార్వతి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా నడిగూడెంలో రాజావారి కోటలో కన్నెగంటి వేణు ప్రసాద్ చిత్ర పటానికి పూలమాల వేసిన అనంతరం కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి ఉండదని, ప్రతి చిన్న అంశానికి ఢిల్లీ పెద్దల సూచనలు సలహాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతోపాటు ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం ఎన్నికల్లో విమర్శించినంత సులభం కాదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని కొనియాడారు. ముఖ్యంగా రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. భూగర్భ జల వనరులు పెరిగేందుకు మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడిక తీయించారని పేర్కొన్నారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించిన చరిత్ర కేసీఆర్‌ది అన్నారు.

## అభివృద్ధి పథంలో మొదటి అడుగు ఆదిలాబాద్ నుంచే.. : మంత్రి సీతక్క



అభివృద్ధి పథంలో మొదటి అడుగు ఆదిలాబాద్ నుంచి పడుతుందని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడైన తర్వాత మొట్టమొదటి బహిరంగ సభ ఇంద్రవెల్లిలోనే జరిగిందని చెప్పారు. ఇంద్రవెల్లి పోరాట స్ఫూర్తితో దళిత గిరిజన దండోరా మోగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. గురువారం(ఫిబ్రవరి 01) ఇంద్రవెల్లిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్తున్న సీతక్క మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తొమ్మిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మంత్రి సీతక్క అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాణహిత ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి దానిని అవినీతి కూపంగా మార్చారని విమర్శించారు. నిరుద్యోగుల ఆశలపై, ఆకాంక్షలపై నీళ్లు చల్లడం వల్లే కాంగ్రెస్ కు అధికారాన్ని కట్టబెట్టారని చెప్పారు. నర్సుల రిక్రూట్మెంట్ కు నోటిఫికేషన్ వేసి వదిలేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియామకాలు చేపట్టామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వందలాది గ్రామాల్లో తాగునీరు కరువైందని.. చాలా గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లు కూడా లేకపోవడం వల్ల ఇక్కడ మహిళలు, పిల్లలు రక్తహీనతతో రోగాల బారిన పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మళ్లీ ఇంద్రవెల్లి నుంచే అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారని సీతక్క తెలిపారు. శుక్రవారం(ఫిబ్రవరి 02) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి ముందుగా కేస్లాపూర్ లో పూజలు చేసిన అనంతరం ఇంద్రవెల్లిలో అమరవీరుల స్మృతి వనానికి భూమిపూజ చేస్తారన్నారు. మిషన్ భగీరథ స్కీం విఫలం కావడంతో ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి మంచినీటి పథకంతో పాటు పలు ప్రాజెక్టులను ఇంద్రవెల్లి నుంచి ప్రారంభిస్తారని సీతక్క తెలిపారు. ఆదివాసీ బిడ్డగా ఉమ్మడి ఆదిలాబాద్ ఆదివాసీల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఈ జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం తనకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇంద్రవెల్లి సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

### ప్రజాపాలను సంబంధించిన దరఖాస్తులను

## మరోసారి పరిశీలించండి

### ప్రజాపాలన దరఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి): ప్రజాపాలను సంబంధించిన దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సచివాలయంలో నిర్వహించిన సమావేశమయ్యారు. కేంద్ర కేబినెట్ సబ్ కమిటీతో కలిసి ప్రజా పాలన దరఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో డూప్లికేట్, పలు తప్పులు ఉండటంతో అర్హులైన వారు నష్టపోకుండా ఉండేందుకు దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలనలో ఐదు గ్యారంటీలకు కలిపి 1,09,01,255 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులకు సంబంధించిన డేటా ఎంట్రీ ప్రక్రియ జనవరి 12వ తేదీ నాటికి పూర్తయ్యింది. ఈ మొత్తం దరఖాస్తుల్లో 2.82 లక్షల డూప్లికేట్ దరఖాస్తులు గుర్తించారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డుల నంబర్లు లేకుండా ఉన్నవి.. ఒకవేళ నంబర్లు ఉన్న తప్పుగా ఉన్న దరఖాస్తులను కూడా గుర్తించారు. ఈ క్రమంలో అసలైన అర్హులు నష్టపోకుండా ఉండేందుకు.. వీటిని మరోసారి పరిశీలించాలని సీఎం ఆదేశించారు.

## త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా

### : భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని కలలో కూడా ఊహించలేదని మేడ్చల్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆ షాక్ నుంచి తానింకా తేరుకోలేదన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తానని చెప్పారు. అభివృద్ధి కోసం సీఎంను కలిస్తే తప్పేంటని ప్రశ్నించిన ఆయన... గతంలో ఇద్దరం తెదేపాలో కలసి పని చేశామని గుర్తు చేశారు. రాజకీయ చర్చకు తావు లేకుండా సీఎంను కలిసే ముందు మీడియాకు సమాచారం ఇస్తానని తెలిపారు. "మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయాలని మా పార్టీ నేతలు అడిగారు. నా కుమారుడికి ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరా" అని మల్లారెడ్డి చెప్పారు.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అందరూ కృషి చేయాలి : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి1,(ప్రజా కలం) : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్-ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి1నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 45 మంది బాలకార్మికులను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరిగింది. 45 మంది బాలకార్మికుల లో తెలంగాణా రాష్ట్రానికి చెందిన 18 మందిని రిహాబులేషన్ సెంటర్ కి తరలించి వారిని స్కూల్స్ లో జాయిన్ చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు చెందిన 27మంది వారి వారి రాష్ట్రాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటా

## - ప్రజా కృతజ్ఞత సభలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి / ఫిబ్రవరి 1/ ప్రజా కలం న్యూస్ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ బరిలో తానే ఉంటానని మల్లు రవికే ఎంపీ టికెట్టు కేటాయించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేనరెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను.. గుండెల్లో పెట్టి చూసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ఆయన పాతవి మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు కొందరు సన్యాసులు.ఆర్టీసీ బస్సు నుంచి బెంజ్ కార్ వరకు ఏం చేసి సంపాదించారు.భార్యల మెడలో నగలు అమ్మి అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు చెల్లించని మీరు సర్పంచుల బాగు గురించి మాట్లాడడం హాస్యాస్పదం.ప్రజా కృతజ్ఞత సభలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను.. గుండెల్లో పెట్టి చూసుకుంటానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో ఏర్పాటుచేసిన ప్రజా కృతజ్ఞత సభ లో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేనరెడ్డిలు పాల్గొని మాట్లాడారు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ తరఫున తాను ఎన్నికల బరిలో ఉన్న సమయంలో కొన్ని గ్రామాలకు పోలేకపోయినా కొందరి కార్యకర్తలను కలవలేకపోయినా వారు గొప్ప మనసుతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచుల బాగోగులను పట్టించుకోని ప్రభుత్వం నేడు సర్పంచుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. మొన్నటిదాకా స్థానికంగా మంత్రిగా కొనసాగిన వ్యక్తికి ప్లానింగ్ బోర్డ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి పొందిన నాడు తిరుపతికి వెళ్లేందుకు దారి ఖర్చులకు సహాయం చేసింది నేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆర్టిసి బస్సులో ప్రయాణం చేసే వ్యక్తి నేడు ఎన్ని కబ్జాలకు పాల్పడితే నేడు బెంజ్ కార్లో తిరుగుతున్నాడో ప్రజలకు చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే మేము అంతకు రెండింతలు మాట్లాడాల్సి వస్తుందని మీరు గుండు సూదితో గుచ్చితే మేము గడ్డపారతో కుచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారంలో లేని నాడే మీ తాటాకు చప్పుల్లకు భయపడలేదని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మర్చిపోకూడదన్నారు. రానున్న కాలంలో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం లోమేఘా రెడ్డి అదే పనిలో ఉంటారని ఆయన హెచ్చరించారు. సమవుజ్జి కాదన్న నాయకుడు నేడు ఓటమిపాలై విశ్రాంతి. తీసుకుంటున్నాడని సమవుజ్జి నేడు ఎవరికి లేదని ఆయన ఎద్దేవ చేశారు.మొన్నీ మధ్య కొత్తగా బీఆర్ఎస్ లో చేరిన నాయకుడు ఒకసారి పునరాలోచించుకోవాలని తాను రాజకీయాల్లో ఉన్న నాడు ఎన్ని రకాలుగా ఆర్థిక సహాయం పొందాడో ఆలోచించుకొని మాట్లాడాలని ఆయన సూచించారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో తనను గెలిపించేందుకు ఏ విధంగా పనిచేశారో రానున్న ఎంపీ ఎన్నికల్లో అంతకుమించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లు రవి ని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు సర్పంచ్లు ఎంపీటీసీలు మల్లు రవికే ఎంపీ టికెట్టు కేటాయించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ బరిలో తానే ఉంటానని ఎంపీ పదవికి అడ్డొస్తుందని భావిస్తే అధికార ప్రతినిధి బాధ్యతలకు రాజీనామా చేస్తారని ఆయన అన్నారు.పార్లమెంట్ కు పోటీ చేసేందుకు అప్లై చేశానని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ని నియోజకవర్గ ప్రజలు ఛాలెంజ్ గా తీసుకొని గెలిపించడం హర్షించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు.ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పోలీసులతో కేసులు పెట్టించి బి ఆర్ ఎస్ నాయకులు మరి ఇబ్బందులకు గురి చేశారని ఆయన పేర్కొన్నారు.పోరాటానికి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్ర ముఖ్య మంత్రి అవ్వడం అందరికీ శుభ సూచకమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం లాంటి పదవులు ఎక్కడి నుంచో రావని ప్రజలు ఆశీర్వాదంతోనే ఇలాంటి పదవులు పొందుతామని ఆయన పేర్కొన్నారు.గత పదెళ్ళ బిఆర్ఎస్ పాలనలో ప్రజా భవన్ చుట్టూ కంచ నిర్మించి ప్రజలకు ప్రభుత్వ పాలనకు దూరం చేశారని నేడు అలాంటి ఇబ్బంది ఏమి లేకుండా కంచెను తొలగించి సమస్యలను తెలుసుకుంటున్న ఏకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన వ్యాఖ్యానించారు.రాజ్యాంగం మార్చాలని చెప్పిన కేసీఆర్ నేడు రాజకీయాలకు దూర మవుతున్నాడని ఆయన విమర్శించారు.నాడు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజాభవన్ కు ఎవరు వచ్చేవారు కాదని నేడు ప్రజాభవన్ ప్రతిరోజూ ఒక జాతర మాదిరి ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి తో పాటు వారి సమస్యకు సంబంధించిన అందరు మంత్రులను అధికారులను కలిసి సమస్యలుపరిష్కరించుకుంటున్నారని ఆయన అన్నారు.తనను ఎంపీగా గెలిపించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధికి తను ఎల్లవేళలా సహకరిస్తానని ఆయన సూచించారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిల పనిచేసి కాంగ్రెస్ పార్టీని ఢిల్లీలో జెండా ఎగరవేసే చేయాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సంఘం నాయకులు శివసేన రెడ్డి మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ బాగా పనిచేస్తుందని ఆయన అభినందించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలు మొట్టమొదటగా కాంగ్రెస్ కార్యకర్తలకు అందుతాయని తదనంతరం అర్హులైన వారందరికీ పథకాలను జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఎంపీ ఎలక్షన్లో మల్లు రవి గారిని గెలిపించాలని. బి ఆర్ ఎస్. బిజెపి ఒకటేనని ఎవరికి ఓటు వేసినా ఫలితం ఉండదని ఆయన అన్నారు.రాబోయే ఎన్నికల్లో అస్సాంలో కాంగ్రెస్ పార్టీని విజయం సాధిస్తుందన్నారు.శ్రీరాముడు కేవలం బిజెపి పార్టీకే కాదని భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరాధ్య దైవం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, ఎక్స్ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## స్టాఫ్ నర్స్ ఉద్యోగం పొందిన మండల వాసి ధర్మసోత్ మౌనిక


తల్లాడ ఫిబ్రవరి 1 (ప్రజా కలం న్యూస్) : తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామానికి చెందిన ధర్మ సోత్ మౌనిక స్టాఫ్ నర్స్ ఉద్యోగం పొంది నియామక పత్రం అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం స్టాప్ నర్సులకు నియామకపు పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా




హైదరాబాదులో అందించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలానికి చెందిన మౌనిక కూడా ఓపెన్ క్యాటగిరిలో 108వ ర్యాంకు సాధించి ఉద్యోగం పొంది నియామకపు పత్రం అందుకుంది. ఆమె తండ్రి శంకర్ లారీ డ్రైవర్, తల్లి చిన్ని కూలి పనులు చేసేవారు. చిన్ననాటి నుండి కష్టపడి చదివిన ఆమె ఖమ్మం లోని మమత మెడికల్ కాలేజీలో విధ్యానభ్యసించి ప్రభుత్వం నుండి స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం సాధించింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తల్లిదండ్రులు సహకారం అందించారన్నారు. అంతే కాకుండా నూతనకల్లు గ్రామానికి చెందిన తన భర్త గడగొట్టి అంజి కొత్తగూడెంలోని కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన ప్రోత్సాహంతో చదివి ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. నూతనకల్లు, రంగంబంజర గ్రామాలకు చెందిన ఇరువురు భార్యాభర్తలకు ఉద్యోగాలు రావడంతో ఆ గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ - జిల్లా విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ వినతి



పెద్దపల్లి,ఫిబ్రవరి01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) : ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సరైన సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు సరైన సమయపాలన పాటించకుండా పాఠశాలకు వస్తూ పోతున్నారని,జిల్లా వ్యాప్తంగా బయోమెట్రిక్ విధానాన్ని అనుసరిస్తున్నారని చెబుతున్నా,అటువంటి దాఖలాలు లేవని విమర్శించారు.కేవలం బయోమెట్రిక్ విధానాన్ని తప్పించుకోవడానికి మిషన్లు మరమత్తుల పేరిట పాఠశాలల నుంచి తీసివేస్తున్నారని ఆరోపించారు. సమయపాలన పాటించకపోవడం వలన పాఠశాలలలోనే విద్యార్థులు క్రమశిక్షణ కోల్పోయి మధ్యలోనే చదువును ఆపివేసి పరిస్థితి ఏర్పడుతుందని,దీనిద్వారా డ్రాప్ అవుట్ విద్యార్థుల సంఖ్య పెరిగిపోతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై మండల విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఉపాధ్యాయుల ఇష్టారీతిన సమయపాలన పాటించకుండా ప్రభుత్వ పాఠశాల అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై,పాఠశాలలపై పర్యవేక్షణ చేయని మండల విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి అందజేసిన వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

డీఈఓ కు వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,నాయకులు సిద్ధార్థ్,విజ్ఞాన్ తదితరులు ఉన్నారు.

## కొత్త సిఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



వనపర్తి జిల్లా ప్రతినిధి/ కొత్తకోట/ ఫిబ్రవరి 1/ ప్రజా కలం న్యూస్ :గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్తకోట పోలీస్ స్టేషన్ కు నూతనంగా సీఐ బాధ్యతలు చేపట్టిన KSరత్నం సార్ కి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పూలబొకే ఇచ్చి శాలువా తో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు పి ప్రశాంత్, వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పి కృష్ణారెడ్డి, యన్.జె. బోయోజ్ ,గోల్లబాబు,బీచుపల్లి యాదవ్, శేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,లతీఫ్, మిషేక్, జెసిపి రాములు, దేవరకద్ర నియోజకవర్గ నాయకులు, కొత్తకోట పట్టణ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలానికి దక్కిన అరుదైన గౌరవం

### - స్టాఫ్ నర్స్ ఉద్యోగం సాధించిన నరాల మౌనిక దేవి



కల్లూరు ఫిబ్రవరి 1 (ప్రజాకలం న్యూస్) : కల్లూరు పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన నరాల మౌనిక దేవి సాఫ్ట నర్స్ ఉద్యోగం సాధించింది ఈ మేరకు హైదరాబాదులో ఆమె ఉన్నతాధికారుల నుండి నియామకు పత్రాలను అందుకున్నారు. మౌనిక దేవి తల్లిదండ్రులు వ్యవసాయం చేసేవారు. ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో చదివిన ఆమె మూడువేల ర్యాంకు సాధించి ఈ ఉద్యోగం పొందింది. ఈ సందర్భంగా మౌనిక దేవి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు నరాల శ్రీనివాస్, వసుంధర పాటు భర్త గోపికృష్ణ సహకారంతో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. పేదలకు తన సహాయ సహకారాలు, సేవా కార్యక్రమాలు చేపడతానని ఆమె తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



తల్లాడ ఫిబ్రవరి 1 (ప్రజాకలం న్యూస్) : తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మూకర ప్రతాప్, పుష్పలత దంపతులకు కుమార్తె హస్నవీకి వంశీతో నిశ్చయ తాంబూలాలు వేడుక గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎస్సై బి. కొండలరావు, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, వడ్డే రామారావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పోట్టేటి జనార్దన్ రెడ్డి, వేమిశెట్టి నాగన్న, తవిడిశెట్టి యుగంధర్, మాజీ జడ్పిటిసి మూకర ప్రసాద్ పాల్గొన్నారు.

## తల్లాడ ఎస్సై కొండల్ రావును సన్మానించిన అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు



తల్లాడ ఫిబ్రవరి 1 (ప్రజాకాలం న్యూస్) :తల్లాడ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బి. కొండలరావును కాంగ్రెస్ పార్టీ అన్నారుగూడెం గ్రామ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకి వారు పుష్పగుచ్ఛం అందించి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు (టాక్టరు), ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా, కళా సమితి నాయకులు రావుల గోపి గౌడ్ పాల్గొన్నారు.

## తల్లాడ ఎస్సై కొండల్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్‌యస్ మండల నాయకులు

తల్లాడ ఫిబ్రవరి 1( ప్రజా కలం న్యూస్) :తల్లాడ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బి.కొండలరావును బిఆర్‌యస్ పార్టీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలసి ఎస్సైకి వారు పుష్పగుచ్ఛం అందించి, స్వీట్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి. భద్రరాజు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ,సొసైటీ డైరెక్టర్ కంపాటి. జామలయ్య,బిఆర్‌యస్ మండల ఉపాధ్యక్షులు ఎక్కిరాల. సుదర్శన్, మాజీ ఎంపీటీసీ తాళ్లురి. నరసింహ,ఇస్నేపల్లి వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.



# వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్..

## - టీఆర్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి1,(ప్రజా కలం) కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె,విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు.బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం పెట్టేవరకు ఉద్యమిస్తాం

## - కలెక్టరేటు ఎదుట హిందువాహిని నిరసన



పెద్దపల్లి,ఫిబ్రవరి01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) హిందూ పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని అనేకసార్లు అధికారులను,ప్రజాప్రతినిధులను కోరినప్పటికీ స్పందిచకపోవడం దురదృష్టకరమని హిందువాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకర్ సాయి ఆగ్రహం వ్యక్తం చేశారు.విగ్రహ ఏర్పాటులో అలసత్వాన్ని నిరసిస్తూ పెద్దపల్లి కలెక్టరేటు ఎదుట గురువారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ వీరోచిత పోరాటాలకు,వీరత్వానికి,తల్లి మాట నిలబెట్టడం కొరకు ముస్లిం శత్రు సైన్యాన్ని ధైర్యంగా ఎదుర్కొని మట్టికరిపించిన ఛత్రపతి శివాజీ వీరత్వం నేటి యువతలో స్పూర్తిని నింపుతోందని,అలాంటి వీరుడికి జిల్లా కేంద్రంలో అద్భుత విగ్రహం ఏర్పాటు చేసి భావితరాలకు ఆయన చరిత్రను అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.పట్టణ సుందరీకరణలో భాగంగా కమాన్ నుండి జెండా చౌరస్తా మార్గంలో శివాజీ విగ్రహ ప్రతిపాదన చేయాలని ప్రజాప్రతినిధులను,అధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు.విగ్రహాన్ని ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సాయి స్పష్టం చేశారు.అనంతరం కలెక్టరేటు ఏఓ శ్రీనివాసుకు వినతిపత్రం సమర్పించారు.ఈ నిరసనలో పూసల శ్యాంసుందర్,విజయ్,వెంకట సాయి,వంశీ,అజయ్,వెంకటేష్,రాకేష్,శ్రీనివాస్, పవన్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సర్పంచ్,సిబ్బందికి

# వార్డు సభ్యుల ఘన సన్మానం



కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 01:(ప్రజా కలం ప్రతినిధి) గ్రామపంచాయతీ పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఐదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని మొట్లపల్లి గ్రామంలో వార్డు సభ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ గోనె శ్యామ్,ఉప సర్పంచ్ రాందేని మల్లేశం,కార్యదర్శి రాజేష్,కారోబార్ తిరుపతి,సిబ్బంది రాములు,రాజయ్య,సదయ్య లకు గురువారం వార్డు సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోనే శ్యామ్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆదరించి గ్రామ అభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి గ్రామ ప్రజలకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నేటితో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్డు సభ్యులు దొమ్మటి శంకరమ్మ-దేవేందర్,సముద్రాల రాజేశం, దుమ్మటి పద్మలత-మల్లయ్య,గాధర్ల మోహన్, బొమ్మెల్ల సుమలత-సదయ్య,పోగుల రమేష్, బొలమల్ల వరలక్ష్మి ఓదెలు,బెజ్జల రవి,జిలుకర సరిత రమేష్,లు గ్రామంలో అందరితో సమన్వయంతో గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతగానో సహకరించిన సర్పంచ్,కార్యదర్శి,సిబ్బందికి,గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో అభివృద్ధి పరంగా ఏమైనా ఒడిదుడుకులు ఉంటే రాబోవు రోజుల్లో వచ్చే నూతన పాలకవర్గానికి చేదోడు వాదోడుగా ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని పాలక వర్గం తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు

# ఓరియంటేషన్ కార్యక్రమం

ఫిబ్రవరి 01, ప్రజాకలం ప్రతినిధి.(వరంగల్/పర్వతగిరి) స్థానిక కొంకపాక ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై, పరీక్షలలో మంచి గ్రేడ్ సాధించడానికై, నిర్భయంగా పరీక్షలు వ్రాయడం ఎలా అనే మొదలగు అంశాలపై కాంప్లెక్స్ స్థాయిలో మండలము లోని వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, మండల నోడల్ అధికారి లింగారెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు పదవతరగతి పరీక్షలపై సూచనలు, అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాస్కర్, కృష్ణమూర్తి, శాంతికిరణ్, ఆనంద్ మోహన్, మజర్, రమేష్, మహేశ్వర్ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు.




## నాయి బ్రాహ్మణ కులానికి చెందినటువంటి

# శ్రీ కర్పూరి ఠాకూర్‌కి భారతరత్న అవార్డు

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ



వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి/ ఫిబ్రవరి 1/ ప్రజా కలం న్యూస్ : గురువారం వనపర్తి పట్టణంలో రాజీవ్ చౌరస్తాలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లోక జన నాయకుడు శ్రీ కర్పూరి ఠాకూర్ కి భారతరత్న అవార్డు ప్రకటించి నందుకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ పట్టణ కమిటీ తరఫున పాలాభిషేకం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ బలహీన బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం బీసీల కోసం నిరంతరం కృషి చేసినటువంటి సేవ బీసీ నాయకుడైన శ్రీ కర్పూరి ఠాకూర్ కి భారతరత్న అవార్డు ఇవ్వడం సంతోషదాయ కమన్నారు దేశంలో అణగారిన కులాలకు చెంది నటువంటి దేశ సేవ చేసినటువంటి వాళ్లని గుర్తించి పద్మశ్రీ పద్మవిభీషణ్ భారతరత్న అవార్డు ఇవ్వడం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సీతారాములు బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు అశ్విని శ్రీనివాసులు బిజెపి సీనియర్ నాయకులు నందకుమార్, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ వెనుకబడిన కులాలను చెందినటువంటి నాయి బ్రాహ్మణ కులానికి చెందినటువంటి కర్పూరి ఠాగూర్ సేవలను గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షులు మోహన్, మోడీ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు పట్టణ నాయకులు అందరూ మోడీ ప్రభుత్వాన్ని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న బిజెపి జిల్లా నాయకులు గోవింద్ డాక్టర్ శ్రీనివాసులు వివిధ మండలాలకు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి/ ఫిబ్రవరి 1 / ప్రజా కలం న్యూస్: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పి శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -10 కార్యక్రమం జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరిగిందని, నెల రోజులలో వనపర్తి జిల్లాలో బాల కార్మికులను పనిలో పెట్టుకొన్న వారి పై 13 ఎఫ్ఐఆర్ జారీ చేశారు. 101 మంది బాల కార్మికులను విముక్తి కల్పించడం జరిగిందని, అందులో 83 మంది బాలురు, 18 బాలికలు మొత్తం 101 సి డబ్ల్యూ సి చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ వారికి అప్పచెప్పి బాల కార్మికుల యజమానులకు, బాల కార్మికుల తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని.ఎస్పి వెల్లడించారు, తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును నాశనం చేయ రాదని సూచించారు.జిల్లాలో బాల కార్మికులు లేకుండా ప్రజలందరూ సహకారం అందించాలని ఎస్పి కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మోహం లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న , శారీరకంగా, మాన సికంగా మరియు లైంగిక ఇబ్బందులు ఎదుర్కొంటే స్థానిక పోలీసు అధికారులకు గానీ, 1098 లేదా డయల్- 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పి పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూ లించడానికి ఆపరేషన్ స్మైల్-10 బృందంలో పని చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని , వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అంజద్, హెడ్ కానిస్టేబుల్ శ్రీమతి సుగుణ కానిస్టేబుల్స్ ఆంజనేయులు స్వామి నరసింహ సిబ్బంది పాల్గొన్నారు..

# ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



మధిర ఫిబ్రవరి 1 (ప్రజాకలం న్యూస్) : ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పేర్కొన్నారు. 16వ తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన కార్మికులు ఎంఈఓ ఆఫీస్ నందు సమ్మె నోటీసును అందించడం జరిగింది. ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయల వేతనం నిర్ణయించి అమలు చేయాలని, కార్మికుల్ని బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడలను రద్దు చేయాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని. ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను అమ్మటం ప్రైవేటుపరం చేయటం ఆపాలని, కేంద్ర స్కీములకు బడ్జెట్ తగ్గించ వద్దని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే కనీస వేతనం అమలు చేయాలని, అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని, నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని అవసరమైన గ్యాస్ను సబ్సిడీతో ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని అక్రమ తొలగింపులు అరికట్టాలని రాజకీయ వేదింపులను నిలిపివేయాలని, వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, కాటన్ బట్టలు యూనిఫామ్ సామాజిక భద్రత కల్పించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల అమలు పరచాలని జరుగు సార్వత్రిక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పడకండి మురళి, వడ్రానపు మధు, కృష్ణకుమారి, చిన్ని, ధనలక్ష్మి, భారతి, రమాదేవి, కనకదుర్గ, బేగం, లక్ష్మి, నర్మదా తదితరులు పాల్గొన్నారు

# బోనకల్లు-ఖమ్మం రహదారికి మోక్షం

## సుదీర్ఘ కాలం నిరీక్షణ తరువాత ఎట్టకేలకు బోనకల్లు-ఖమ్మం రహదారికి మోక్షం



మధిర ఫిబ్రవరి 1బోనకల్లు : సుదీర్ఘ కాలం నిరీక్షణ తరువాత ఎట్టకేలకు బోనకల్లు-ఖమ్మం రహదారికి మోక్షం లభించింది. గుంతలమయంగా మారిన రోడ్డుపై ప్రయాణం సాగించేటప్పుడు నరకయాతన అనుభవించేవారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పందించి మరమ్మతులు ప్రారంభింప జేశారు. 28 కి.మీ. దూరం ఉన్న ఈ రహదారి సగం మాత్రమే బాగుంది. మిగిలిన మొత్తంలో అడుగడుగునా గోతులు ఏర్పడ్డాయి. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.4కోట్లతో రోడ్డును బాగు చేశారు. అప్పటినుంచి రహదారిని పట్టించుకోలేదు. ఇటీవల బోనకల్లు, చింతకాని మండలాల్లో పర్యటించిన భట్టివిక్రమార్క దృష్టికి ఈ ప్రాంత వాసులు రహదారి సమస్య తీసుకొచ్చారు. నాలుగు వరసలుగా విస్తరించి హైదరాబాద్-విజయవాడ హైవేకు ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు వద్ద అనుసంధానం చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రజలు ఇబ్బంది పడకుండా మరమ్మతులు పూర్తి చేయిస్తామని, తరువాత విస్తరణకు పూనుకుందామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇటీవల రూ.4కోట్లతో మరమ్మతులు ప్రారంభించగా పనులు యుద్ధప్రాతిపదికన నడుస్తుండటంతో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు

## సన్మానించి న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి








పాలేరు ఫిబ్రవరి 01(ప్రజాకలం న్యూస్) : నేలకొండపల్లి మండల పరిధిలోని గురువారం కొత్త కొత్తూరు గ్రామానికి చెందినటువంటి గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ,సమాచార, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చేతుల మీదుగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకోవడం జరిగింది. తదనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దివ్యమూర్తి మెడలో మెడల్ వేశారు. తదనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుగ్గిళ్ళ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే 29 అవార్డులు తెచ్చుకుని 2500 పైన పుస్తకాలు చదివి అపర మేధావిగా గుర్తింపు పొంది ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్న దివ్యమూర్తి భవిష్యత్తులో ఎన్నో విజయాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మై కంప్యూటర్స్ అధినేత బూర సైదారావు గౌడ్, సునీల్ కేఫ్ అధినేత సునీల్ రెడ్డి, మట్టా దర్గా స్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## గ్రామీణ వైద్యులు పేద ప్రజలకు వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందాలి

## ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యాన్ని మాత్రమే చేయాలి




ఖమ్మం ఫిబ్రవరి 01(ప్రజా కలం న్యూస్) ఖమ్మం గ్రామీణ వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర రెవెన్యూ , సమాచార , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం పట్టణంలోని మంత్రి పొంగులేటి కార్యాలయంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభ పోస్టర్ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు నిత్యం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు . ఫిబ్రవరి 11వ తేదీన ఖమ్మం పట్టణంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభలో పాల్గొనేందుకు వస్తానని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ , దుంపల రవికుమార్ , గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి , జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ , చింతకాని మండల అధ్యక్షులు సుంకర కొండలరావు , రూరల్ మండల అధ్యక్షుడు పిడియాల భాస్కర్ , నాయకులు మిడిదొడ్డి వెంకటేశ్వర్లు , పోతురాజు తిరుపతి , ఎం వెంకటేశ్వర్లు , ఉపేందర్ , నాగేందర్ తదితరులు పాల్గొన్నారు .

# రామగుండం సీపీగా తరుణ్ జోషికి అదనపు బాధ్యతలు




పెద్దపల్లి,ఫిబ్రవరి01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మల్టీ జోన్ వన్ ఐజి తరుణ్ జోషికి రామగుండం పోలీస్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర డీజీపి రవి గుప్త గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.రామగుండం సీపీగా పనిచేస్తున్న రెమా రాజేశ్వరిని అత్యవసరంగా రిలీవ్ అయి తరుణ్ జోషికి బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.రేమా రాజేశ్వరిని వుమెన్ సేఫ్టీ డిఐజిగా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు.

# పెద్దశంకరంపేటలో అక్రమ కల్లు దుకాణాలు

## లైసెన్స్ లు 3.. నడుస్తున్నవి 15

## -పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

మెదక్, ఫిబ్రవరి 01 (ప్రజాకలం ప్రతినిధి) మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో అక్రమ కల్లు దుకాణాలు జోరుగా నడుస్తున్నాయి. వాస్తవానికి అధికారికంగా లైసెన్స్ లు ఉన్నవి కేవలం మూడు దుకాణాలు మాత్రమే ఉండగా. 15 కల్లు దుకాణాలు నడుస్తుండటం బట్టి అక్రమ కల్లు వ్యాపారం ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అడ్డు కోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మమూళ్ళ మత్తుతో చూసి చూడనట్టు వ్యవహరిస్తుండటం



అక్రమ కల్లు దందా మూడు సీసాలు.. ఆరు పెట్టేలు అన్నట్టు.. సాగుతోంది. అక్రమ కల్లు వ్యాపారం చేసే వారు నిషేధిత మత్తు పదార్థాలు అయిన క్లోరోఫామ్, ఆల్ఫాజోదం, డైజోఫామ్ కలిపి కల్తీ కల్లు తయారు చేసి అమ్ముతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కల్తీ కల్లు తాగడం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొందరు కల్తీ కల్లు తాగి మత్తులో ఎక్కడికి వెళ్తున్నమో తెలియక రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్లు దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు తూతు మంత్రంగా తనిఖీలు చేసి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి ఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శిగా నరేష్ నియామకం

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 01 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం పార్టీ రాష్ట్ర నాయకుల నుండి నియామక పత్రం అందుకున్నారు. ఈ నియామకం



నేటి నుండి అమలులోకి వస్తుందని బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణతార, మండల అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. నరేష్ ఇప్పటి వరకు భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షునిగా 2020 నుండి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో 2016 నుండి 2020 వరకు రెండు పర్యాయాలు అన్నాసాగర్ బూత్ అధ్యక్షునిగా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# పిఆర్టియు డైరీ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్

సిద్దిపేట:01 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ చే పి ఆర్ టియు సిద్దిపేట



జిల్లా శాఖ డైరీ గురువారం సాయంత్రం కలెక్టరేట్లో ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లు గారి ఇంద్రసేనారెడ్డి బెజ్జంకి మండల శాఖ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రజనీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ మాట్లాడుతూ. అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో విద్యాభివృద్ధికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.

# రేగోడ్ లో సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్

ప్రజాకలం ఫిబ్రవరి 01 : తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పరిధిలోని అన్ని పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ నిర్వహించాలన్న ఆదేశాలతో గురువారం రేగోడు మండల కేంద్రమైన రేగోడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగోడు ప్రధానోపాధ్యాయురాలు సుశీల రాణి, సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ కన్వీనర్, స్థానిక పాఠశాల సాంఘిక ఉపాధ్యాయులు అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లోని సాంఘిక శాస్త్ర నైపుణ్యాలను పెంపొందించడం, వెలికితీసే నేపథ్యంతో మండలంలోని 3 ఉన్నత పాఠశాలలు మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లోని విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగోడు లో సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ ని నిర్వహించడం జరిగింది.టెస్టును ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విభాగాలలో వేరువేరుగా నిర్వహించడం జరిగింది.ఫలితాలు కూడా రెండు మీడియంలలోని విద్యార్థులకు ఒక్కో మీడియానికి ముగ్గురు చొప్పున విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో ఫస్ట్ ఎం. స్నేహ, సెకండ్ జే. వైష్ణవి, ఎస్. స్నేహ. ముగ్గురు కూడా మోడల్ స్కూల్ కి చెందినవారు విజేతలయ్యారు.తెలుగు మీడియంలో ఫస్ట్.ఆర్ రవి జెడ్పిహెచ్ఎస్ రేగోడ్, సెకండ్ ఎం. మల్లీశ్వరి కేజీబీవీ రేగోడ్, తాడ్ కే. ఉమేష్ జడ్పిహెచ్ఎస్ రేగోడుకు చెందినవారు విజేతలయ్యారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ రేగోడు ప్రధానోపాధ్యాయులు సుశీల రాణి, సోషల్ ఫోరం మండల కన్వీనర్ అశోక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయప్రకాష్, మోడల్ స్కూల్ సోషల్ స్టడీస్ టీచర్ మాధవి, కేజీబీవీ టీచర్ స్వప్న,లింగంపల్లి ఉపాధ్యాయులు మంగ్యానాయక్, వెంకటరమణ, జగిర్యాల ఉపాధ్యాయులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# రవాణా శాఖ ఆధ్వర్యంలో...

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవం

## - వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## - అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విక్రమ్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 01 ప్రజా కలం ప్రతినిధి : వాహనదారులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలను పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన ఓ ట్రాక్టర్ ను ఆపి డ్రైవర్ కు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ట్రాక్టర్ ట్రాలీ వెనక రెడ్ రేడియం స్టిక్కర్ అతికించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను ఎప్పుడు వెంటే ఉంచుకోవాలన్నారు. వాహనాలు ఇన్సూరెన్స్ చెల్లిస్తూ, ఎప్పటికప్పుడు రెన్యువల్ చేయాలని ఆయన సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఆయన తెలిపారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది కేవలం హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మృతి చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రఫిక్, హోంగార్డ్ మోహన్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల కుటుంబాలను పరామర్శించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 01 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పార్టీ శ్రేణుల కుటుంబాలను పరామర్శించారు. సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ సర్పంచ్ సాయిలు తల్లి కొన్ని రోజుల క్రితం చనిపోయారని తెలిసి నేడు వారి ఇంటికెళ్ళి పరామర్శించారు. తర్వాత గాంధారి మండల రామలక్ష్మణపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దు తల్లి అనారోగ్యంతో ఇటీవలే చనిపోయారని తెలిసి వారి కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించారు. ఆయన వెంట ఆయా మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు. తాడ్వాయి మండల నందివాడ గ్రామానికి చెందిన మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు బక్క రాజు తండ్రి బక్క రాజయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. నేడు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి



ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, శివాజీ రావు, గ్రామ నాయకులు రాజా గౌడ్, రాజయ్య, బుజగం, బాల్ రెడ్డి, దాత్తు రెడ్డి,సంజీవరెడ్డి,కిషన్ గౌడ్,వెంకట్,మోహన్, గణేష్, గోవింద్,ముక్కు సాయిలు,రాజు, తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా మార్చాలి - అక్షయ్ కుమార్




గజ్వేల్:01 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలి అని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఏసి రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్ కోరారు. గజ్వేల్ లో గురువారం అక్షయ్ కుమార్ మాట్లాడుతూ 1988వ సంవత్సరంలో ఏర్పాటు చేయబడి గత 35 సంవత్సరాల కాలంగా వేలాది మంది విద్యార్థులను నాణ్యమైన ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన రాష్ట్రంలోనే ఏకైక ఎస్సీ బాలుర ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల అయిన గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని తద్వారా పేద విద్యర్థులు

గజ్వేల్ లోనే ప్రభుత్వ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు తమ ఉన్నత చదువులను కొనసాగించేందుకు వీలు కలుగు తుందని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తూ అనుమతి ఉత్తర్వులు వెలువరించి ఈ 2024-25 విద్యా సంవత్సరం నుండే ఇంజనీరింగ్ అడ్మిషన్లు ప్రారంభించుటకు సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్న దృష్ట్యా స్థానిక గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ఈ విషయం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుని గజ్వేల్ ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలను కూడా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయించేందుకు తగిన కృషి చేసి ఈ 2024-25 విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు

# యాభై పాఠశాలలకు ఉచిత ఫుట్‌బాల్ పంపిణీ



ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 01

భారత ప్రభుత్వపు విద్యా మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం ఆధ్వర్యంలో "ఫుట్‌బాల్ ఫర్ స్కూల్స్ (F4S)" నిర్వహించబడింది. ఇది సోమవారం ఉదయం ముంబైలోని పి.ఎ శ్రీకేంద్రీయ విద్యాలయ ఐ.ఐ.టి పోవై లో ఏర్పాటైంది. దీనికి ముఖ్య అతిథిగా న్యూఢిల్లీ నుంచి అసిస్టెంట్ కమిషనర్ (అకాడ్) కెవిఎస్ (హెడ్ క్వాటర్) ఎన్. అర్ మురళి గారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మార్గదర్శనం చేస్తూ విద్యార్థులు చదువు తోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈసారి ముంబైలోని యాభై పాఠశాలలకు ఐదు చొప్పున "ఫిఫా ఫుట్‌బాల్" లను భేటీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చార్కోప్ సెక్టార్-2 ఎం.పి.ఎస్ సెకండరీ స్కూల్ ప్రిన్సిపాల్ వృషాలి ఎం. దేశాయ్, సుజాతా ఎన్. వర్మ కొలాబా మున్సిపల్ సెకండరీ ఇంగ్లీష్ స్కూల్, ఐషా ఎన్. లోంధే గిల్డర్‌లేన్ సెకండరీ ఎం.పి.ఎస్ స్కూల్, మేఘరాజ్ శెఠి సెకండరీ స్కూల్ -బైకలా మొదలైన వాటికి కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ వినోద్ వాంఖేడే, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి అమృత గులియా చేతుల మీదుగా వితరణ చేశారు. సునీల్ అహిర్, ప్రేమ కిషన్ మహడిక్, నితిన్ గైక్వాడ్, మూల్ నివాసి మాలజీ, ఉపాధ్యాయుల తోపాటు క్రీడా విద్యార్థులు కూడా మంచి సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయపర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సిపి

హనుమకొండ ఫిబ్రవరి 1 ప్రజా కలం ప్రతినిధి

రాయపర్తి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్జా గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహిస్తున్న పని తీరుపై పోలీస్ కమిషనర్ అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన సిపి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా గురువారం రాత్రి కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు సిబ్బంది పనితీరుపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు.

# కొండం అరుణ అశోక్ రెడ్డి

## సర్పంచ్ పదవి విరమణ సభ

యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 1 ( ప్రజా కలం ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల లో కాచారం గ్రామం సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి గురువారం రోజున కాచారం గ్రామపంచాయతీ ఆవరణంలో



పదవి విరమణ సభ ఏర్పాటు చేసి సభ ఉద్దేశించి సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ నా ఐదుసంవత్సరాల పరిపాలనలో గ్రామ ప్రజలకు సేవ చేసి గ్రామాన్ని అభివృద్ధి పరిచి పలు సంక్షేమ కార్యక్రమాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తృప్తి చెందినాను ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎంతటి విజయమైన సాధించవచ్చు గ్రామ అభివృద్ధి నేను కోరుకున్నానని ఆమె అన్నారు గ్రామ ప్రజలు సర్పంచ్ వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించినారుఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామ్ రెడ్డి పుట్ట శ్రీనివాస్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మేడారం వచ్చే భక్తులకు ఏటూరు నాగారం అభయారణ్యం అటవీశాఖ రుసుము నుంచి మినహాయింపు మంత్రి కొండా సురేఖ

హనుమకొండ ఫిబ్రవరి 1 ప్రజా కలం ప్రతినిధి

త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 29 దాకా పర్యావరణ రుసుము (ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్ ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 1 ( ప్రజా కలం ప్రతినిధి) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో గురువారం రోజునఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య నివాసంలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోయాదగిరి పల్లె చెందిన బూడిది నాగరాజు క్యాలెండర్లు ముద్రించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించినారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య మాట్లాడుతూ సామాజిక సేవ చేయటం వల్ల ప్రజలకు దగ్గరవుతూ సేవా దృక్పథం పెరగడంతో ప్రజలతో మమేకమై పోవడంతో ప్రజలు సేవ చేసిన వ్యక్తులను ఎప్పుడు గుర్తుంచుకుంటారని బూడిది నాగరాజును క్యాలెండర్ ఆవిష్కరించి సందర్భంగా అభినందించినాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యాదగిరిగుట్ట చీర శ్రీశైలం ఎంపీపీ యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమెంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## సర్పంచులను సన్మానించిన జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్.



ఫిబ్రవరి 01, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి) గురువారం ఉమ్మడి దౌలత్ నగర్ గ్రామంలో భాగస్వామ్యం గల చెరువుకొమ్ముతండ, ఇస్లావత్ తండా గ్రామాల సర్పంచ్ ల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో దేశీరాం నాయక్, రమేశ్ నాయక్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు క్రిష్ణంరాజు, రమాదేవి, ఉపసర్పంచులు బాలాజీ పీర్యానాయక్ వార్డు సభ్యులు, తండాపెద్దలు, మల్టీవర్కర్ లు, అంగన్వాడీ వర్కర్ లు హెల్పర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇస్లావత్ తండాలో సర్పంచ్ కార్యదర్శి మల్టీవర్కర్ లను, వార్డుసభ్యులను, అంగన్వాడీ సిబ్బందికి సన్మానం చేశారు.

## నేడు జరగబోయే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ సదస్సును జయప్రదం చేద్దాం.

### బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

గజ్వేల్ నియోజకవర్గం:01 ఫిబ్రవరి ( ప్రజా కలం ప్రతినిధి)

శుక్రవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ గ్రామీణ ఉపాధి హమి పరిరక్షణ సదస్సు కరపత్రాలను మర్కుక్ మండల్ పాతూర్ గ్రామ ఉపాధి హమి కూలీలతో గురువారం నాడు దళిత బహుజన



ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కూలీలతో కలిసి విడుదలచేసి సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఉపాధి హమి చట్టం లో కేంద్ర ప్రభుత్వం మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎమ్ ఎమ్ ఎస్), ఆధార్ బేసిడ్ వేతనాలు ఇవ్వాలనే నిబంధనల వలన కూలీలు ఉపాధి పట్ల అనాసక్తత కలిగేవిధంగా ప్రభుత్వాలు నెట్టివేస్తున్న పరిస్థితులపై ఫిబ్రవరి 2వ తేది అనగా నేడు దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే జాతీయ గ్రామీణ ఉపాధి హమి పరిరక్షణ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అథితులుగా రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టి.గొపాల్ రావు, ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ ఉపాధి హామీ పథకం మాజీ డైరెక్టర్, కోదండరాం ప్రొఫెసర్ ఎమ్మెల్సీ, మానవ హక్కుల వేదిక జాతీయ సమన్వయ కర్త జీవన్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ హాజరుతున్నారు. కనుక ఉపాధి కూలీలు, గృహ కార్మికులు, ర్యాక్ పిక్టర్స్, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ, తమ సమస్యలను పెద్దల దృష్టికి తెవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నాడు.

## వచ్చే పార్లమెంట్ సమావేశల్లో యస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

సూర్యాపేట:ప్రజాకలం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 1

వచ్చే పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి పల్లేటి లక్ష్మణ్ మాదిగ కోరారు.

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం



నిర్వహించడం జరిగింది.వచ్చే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి పల్లేటి లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు. మేడి పాపయ్య నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు పోరాటానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. మాదిగలను తెలంగాణ రాష్ట్రంలో మేడి పాపయ్య నాయకత్వంలో ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం డప్పు చెప్పు వృత్తిదారులకు 5000 పెన్షన్ మంజూరు చేయాలని పేర్కొన్నారు. త్వరలోనే హైదరాబాదులో మాదిగల బహిరంగ సభను నిర్వహిస్తామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, టౌన్ అధ్యక్షులు కనుకు ప్రశాంత్, వల్దాస్ మురళి, రాజేష్, జగన్, జిల్లా ప్రవీణ్,వెంకటాద్రి, భరత్, కందుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ది చెఫ్ టేబుల్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ ఫిబ్రవరి 1 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ కాజీపేట్ చైతన్యపురి, ప్రశాంత్ నగర్ కాలనీ, లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ది చెఫ్ టేబల్ ఫుడ్ కోర్టును' ప్రారంభించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ట్రై సిటీలోని ది



చెఫ్ ఫుడ్ కోర్ట్ లో రుచికరమైన బిర్యాని దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో మహమ్మద్ మోసిన్,ఈ వి శ్రీనివాస్, నబిన్, ముజాహిత్, ఇంబ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో కుష్టు వ్యాధి నియంత్రణకు చర్యలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

- ఫిబ్రవరి 13 వరకు కుష్టుపై స్పార్ష్ అవగాహన క్యాంపెయిన్
- కుష్టు వ్యాధి ప్రాథమిక నిర్దారణ కోసం లక్షణాలపై విస్తృత ప్రచారం చేయాలి
- కుష్టు వ్యాధిపై అపోహలను నివృత్తి చేయాలి
- కుష్టు వ్యాధి నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజా కలం ప్రతినిధి)పక్కా కార్యాచరణతో పనిచేస్తూ కుష్టువ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్టు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,జిల్లాలోని కుష్టు రోగుల నిర్థారణ కోసం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహి స్తున్నామని,ప్రతి వైద్య బృందంలో ఒక ఆశ కార్యకర్త సభ్యులుగా ఉంటారని, 2,02,297 ఇండ్లలో గుర్తింపు క్యాంపెయిన్ జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహించే సిబ్బందికి అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని,ప్రభుత్వ నిర్దేశిత నమూనాల్లో రిపోర్టులు సకాలంలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.వైద్య బృందాలు ఉదయం 6 గంటల నుండి10 గంటల వరకు ఇంటింటికి తిరిగి ఇంటిలో ఉన్న సభ్యులందరినీ ఏమైనా స్పర్శ లేని (మొద్దు బారిన),రాగి రంగులో కనపడే మచ్చలు ఉన్నాయా అని పరిశీలించి, అనుమానిత లక్షణాలను గుర్తించిన వారి జాబితాను స్థానిక వైద్యాధికారికి సిఫార్సు చేస్తారని,స్థానిక వైద్యాధికారి వీరిని పరిశీలించి వారికి కుష్టు వ్యాధి సోకినది,లేనిది నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు.కుష్టు వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని,కుష్టు వ్యాధి నియంత్రణపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సూచించారు.కుష్టు వ్యాధి సోకిన వారికి ఉచితంగా ప్రభుత్వం నుండి మందులు అందిస్తామని, ఒకటి నుండి ఐదు స్పర్శ లేని మచ్చలు కలవారికి ఆరు నెలల ఎం.డి.టి (బహుళ ఔషద) చికిత్స,అంతకంటే ఎక్కువ మచ్చలు కలిగిన వారికి 12 నెలల చికిత్స అందించ బడుతుందని అన్నారు.కుష్టు వ్యాధి లక్షణాలను తొందరగా నిర్ధారించుకొని మందులు వాడడం వలన పూర్తిగా కోలుకోవచ్చునని, వ్యాధిని సకాలంలో గుర్తించకుంటే అంగవైకల్యం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.అంగవైకల్యం ఏర్పడిన తరువాత మందులు వాడినప్పటికీ కుష్టు వ్యాధి నయమవుతుంది కానీ అంగవైకల్యం అలానే ఉంటుందని,అందువల్లన ఆశాలు ఇంటి వద్దకు వచ్చినప్పుడు అనుమానం ఉన్నవారు సందేహపడకుండా వారితో పరీక్ష చేయించుకొని,వైద్య బృందాలకు సహకరించాలని కోరారు.కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రజలు,ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని,ప్రస్తుతం మన జిల్లాలో 51 మంది చికిత్స పొందుతున్నారని అన్నారు.కుష్టు వ్యాదిపై ఎటువంటి అపోహాలకు గురికావద్దనీ,ప్రతి ఒకరు ఆశాలు ఇంటికి వచ్చినప్పుడు పరీక్షలకు సహకరించాలని కోరారు.కుష్టు వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే త్వరితగతిన నయం చేయవచ్చని,కుష్టు వ్యాధి లక్షణాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని గ్రామ పంచాయతీలలో, పట్టణాలలో,అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ.డాక్టర్ కృపాబాయ్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్,డాక్టర్ రవి సింగ్,వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు,జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే.రంగారెడ్డి,మునిసిపల్ కమిషనర్లు,డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డి.పి.ఎం. ఓ.పి.జయకర్, ఎన్.టి.ఈ.పి.-పి.ఓ.డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి,ఎన్.సి.డి.వి.ఓ.డాక్టర్ మధుకర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పి.ఓ.ఎస్.హెచ్. యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కల్గి ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ - పని చేసే చోట వేధింపుల నివారణకు ఎల్.సి.సి కమిటీ ఏర్పాటు

- గోప్యంగా షీ టీం ద్వారా మహిళల సమస్యలు పరిష్కరిస్తున్నాం
- పి.ఓ.ఎస్.హెచ్.యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి,ఫిబ్రవరి 01:(ప్రజా కలం ప్రతినిధి)పి.ఓ.ఎస్.హెచ్.యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కల్గి ఉండాలని, పనిచేసే ప్రదేశాలలో వేధింపులకు గురైతే వెంటనే మహిళా వేధింపుల నిరోధక కమిటీకు ఫిర్యాదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పి.ఓ.ఎస్.హెచ్.యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, మహిళా సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని,మహిళలకు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కమిటీలు ఉన్నాయని,మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కోసం 10 మంది కంటే అధికంగా మహిళలు పని చేసే చోట ఇంటర్నల్ కమిటీ లను ఏర్పాటు చేయాలని పి.ఓ.ఎస్.హెచ్. 2013 చట్టం నిర్దేశించిందని,ఆ చట్టం ప్రకారం పది మంది కంటే తక్కువ మహిళా ఉద్యోగులు ఉన్న వారి కోసం లోకల్ ఫిర్యాదు కమిటీ ఉంటుందని అన్నారు.మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీం బృందాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని,ఫిర్యాదు చేసే మహిళల వివరాలు గోప్యంగా ఉంచుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని,మహిళలపై వేధింపుల నివారణ కోసం సఖి కేంద్రాల ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ సి.ఐ.క్రిష్ణ మాట్లాడుతూ,షీ టీం ద్వారా మహిళలు చేసే ఫిర్యాదుల వివరాలు బయటకి చెప్పమని,మహిళలు పోలీస్ స్టేషన్ కు రావాల్సిన అవసరం కూడా ఉండదని, తమ ఫిర్యాదును సెల్‌నంబర్ 630392 3700 కు పంపాలని ఆయన తెలిపారు.ప్రస్తుతం అధికంగా యువతులు ప్రేమ వలలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సామాజిక మాధ్యమాల్లో తమ వివరాలను ప్రైవసీ లో పెట్టుకోవాలని సూచించారు.సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, ఆన్ లైన్ లో అపరిచితులతో పరిచయాలు పెంచు కోవద్దని,అనవసరపు లింకులు ఓపెన్ చేయవద్దని,ఆన్ లైన్ లో డబ్బు నష్టపోతే వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచిం చారు.కార్యక్రమంలో బేటి పడావో బేటి బచావో,బాల్య వివాహాలనివారణ,మహిళా సాధికారత వంటి పలు అంశాలపై నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేసాయి.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,ఎస్ఐ లు రాజేంద్ర ప్రసాద్,శివాని,జిల్లా కోఆర్డినేటర్ దయ అరుణ,జెండర్ స్పెషలిస్టులు సుచరిత,స్వప్న,ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# అబద్దాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్

### కేసీఅర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి గ్రామాల ఆర్థిక పరిపుష్టికి కృషిచేసిన బిఆర్ఎస్ ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్:01 ఫిబ్రవరి ( ప్రజా కలం ప్రతినిధి )

అబద్దాల హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కగా, గత సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లోని ఐఓసీ కార్యాలయంలోనీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దానరి అమరావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజ్వేల్ మండలంలోని సర్పంచులు ఉపసర్పంచుల పదవి కాలం ముగింపు సందర్భంగా సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామాల ఆర్థిక పరిపుష్టికి కృషిచేసిన కేసీఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని స్పష్టం చేశారు. ముఖ్యంగా అభివృద్ధికి చిరునామాగా నిలిచిన గ్రామాలలో పంచాయతీ భవన నిర్మాణాలు, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, పాఠశాలల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు కండ్లకు కనిపిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సర్పంచులు సొంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయగా, ఎప్పుడు ఎన్నికలు జరిగినా వారిని తిరిగి గెలిపించుకుంటామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యపడిందని, అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూసిన ఆయన నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. విద్యా, వైద్యం, రవాణా, పారిశ్రామిక తదితర రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన కెసిఆర్ రైల్వే లైన్50 ఏర్పాటు చేయడంతో పాటు యూనివర్సిటీలు, సకల వసతులతో కూడిన సమీకృత మార్కెట్ యార్డు, ప్రభుత్వ భవన సముదాయం, ఎడ్యుకేషన్ హబ్, మహతి ఆడిటోరియం తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 50 రోజులు దాటుతున్నా ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ లక్ష్యంగా విమర్శలు చేస్తూ అవినీతి జరిగిందంటూ పబ్బం గడుపుతున్నట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా సాగునీరు, తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్ గజ్వేల్ ఒడిలో మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టులు నిర్మించి శాశ్వతంగా సమస్యలను పరిష్కరించిన ఘనత దక్కించుకున్నట్లు వివరించారు. అలాగే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని చూపించి ప్రజలను ఓట్లు అభ్యర్థించాలని కోరగా, రాష్ట్ర ప్రజలు కేసీఆర్ కు అండగా నిలుస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎంపీపీ అమరావతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, ఎంపీటీసీలఫోరమ్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపిటిసి అశోక్, మండలంలోని సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు తదితరులున్నారు

## సమ్మె నోటిస్ అందజేత

మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి, ఫిబ్రవరి 1

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఈ నెల 16 వ తారీకున దేశవ్యాప్త సమ్మె చేస్తున్న సమ్మె నోటీసు ను మండల పరిషత్ అభివృద్ధి




అధికారి యం. జానకి రాములు కి,మండల పంచాయితీ అధికారి టి. ఆంజనే యులు కి సమ్మె నోటీసును అంద జేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో సి. ఐ. టి. యు. జిల్లా కమిటీ సభ్యుడు రన్ మియా గ్రామపంచాయితీ అధ్యక్షుడు రవి. మండల కార్యదర్శి మైసయ్య,దేవదానం,గురువారెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటయ్య, నాగయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరమ్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

మఠంపల్లి:ప్రజాకలం ప్రతినిధి, ఫిబ్రవరి 1

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు గురువారం తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షను మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పరీక్ష నిర్వహణ, ఫలితాల ప్రకటన అనంతరం టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పిల్లుట్ల.వీరస్వామి మాట్లాడుతూ, మండల స్థాయిలో ఎంపికైన బి . నరహరి, ఏ.కార్తీక్ జడ్పీహెచ్ఎస్ అల్లిపురం,పి. యామిని మోడల్ స్కూల్ మఠంపల్లి , ఎస్.కె జహీర్ జడ్పీహెచ్ఎస్ రఘునాధపాలెం విద్యార్థులకు సూర్యాపేటలో ఫిబ్రవరి 3న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు జి. సతీష్ ,బి. సైదయ్య గౌడ్, బి మల్లేష్, జి. రమేష్, జె. రాజు, ఎస్. సూర్యనారాయణమూర్తి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల అకాడమీలో రక్తదాన శిబిరం

హనుమకొండ ఫిబ్రవరి 1 ప్రజాకలం ప్రతినిధి

సామాజిక బాధ్యతలో భాగంగా ఈరోజు నంద్యాల అకాడమీ మరియు రామప్ప అకాడమీలో గల ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న 30మంది




విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తదానంతో ఒకరి ప్రాణం కాదు మూడు ప్రాణాలు నిలబెట్టచున్నారని నంద్యాల అకాడమీ డైరెక్టర్ ఐలి వంశీకృష్ణ మాట్లాడుతూ రక్తదానం ఒక సామాజిక బాధ్యత అన్నారు. స్వచ్ఛందంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామప్ప అకాడమీ డైరెక్టర్ ఐలి చంద్రమోహన్ గౌడ్,ఐలి వంశీకృష్ణ గౌడ్,పెద్ది వెంకటనారాయణ గౌడ్,పొట్లపల్లి శ్రీనివాసరావు,పి శ్రీనివాస్, బిడియం జి శ్రీనివాస్, డాక్టర్ మోహన్ రావు. శివాజీ, అశోక్, నవీన్ భారత,రాజు నార్లపురం లు పాల్గొన్నారు.

## గజ్వేల్ సిఐ సైదాను సన్మానించిన ఆర్యవైశ్య నాయకులు

గజ్వేల్:01 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సైదా ను



వారి కార్యాలయంలో గురువారం గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యదర్శి అత్తెల్లి లక్ష్మయ్య, ఐ వి ఎఫ్ రాష్ట్ర పిఆర్ఓ శివకుమార్, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు భద్రయ్య, గోశాల నిర్వాహకులు ఎం శ్రీనివాస్, మురళీకృష్ణ కమిటీ సభ్యులు మెట్ రాములు తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి చిరు సహాయం

గజ్వేల్ నియోజకవర్గం: 01 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం లోని వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన కొడపర్తి భూపాల్ చాలా రోజుల నుండి అనారోగ్యం తో బాధపడుతూ మంగళవారం రోజు మరణించారు. విషయం తెలుసుకున్న భూపాల్ తో పాటు



కంపెనీ లో పని చేసిన స్నేహితులు గురువారం రోజు భూపాల్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తమ వంతు సహాయంగా 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో అమీర్ పాషా, మహేష్, ఎన్.రాజు, పి. రాజు, ప్రభాకర్, కర్ణాకర్, బాబు, నరేష్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో ఉపాధి హామికి పెరగని నిధులు

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

గజ్వేల్:01 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

2023-24కి సవరించిన కేంద్ర బడ్జెట్ లో ఉపాధి హమి పథకానికి



నిధుల కేటాయింపులో పెరుగుదల లేకపోవడం వల్ల 2024-25కి కేటాయించిన బడ్జెట్ నిరాశాజనకంగా వుందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కొరత ఆశాజనకంగా ఉన్న కార్మికులను నిరాశకు గురిచేస్తుందన్నారు. ప్రత్యేకించి వివిధ సాంకేతిక జోక్యాల కారణంగా గత సంవత్సరం కూలీలు ఎదుర్కొన్న సవాళ్లను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. నిధుల కొరత వల్ల ఉపాధి హామి పథకంపై ఆధారపడిన పెద్ద సంఖ్యలో వున్న గ్రామీణ ప్రజల సంక్షేమాన్ని దెబ్బతీయడమే కాకుండా చట్టం ద్వారా హామీ ఇవ్వబడిన వారి జీవించే హక్కును కూడా ఉల్లంఘిస్తుందన్నారు. ముఖ్యంగా, బడ్జెట్ అంచనా వేసిన సంవత్సరాంతపు బకాయిలను తీసివేసిన తర్వాత నలభై రోజుల కంటే తక్కువ పనికి సరిపోతుందన్నారు. వారి జీవనోపాధి కోసం ఉపాధి హమి పని పైపై ఆధారపడే వారి కోసం ఒక స్థిరమైన మరియు ప్రభావవంతమైన మద్దతు వ్యవస్థను ఏర్పాటు చేయడానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలన్నారు.

## చెన్నైలో జరిగిన 16 విద్యార్థి సంఘాల ర్యాలీలో ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ నాయకులు

### నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని చెన్నైలో ర్యాలీ- ర్యాలీలో పాల్గొన్న నాయకులు




నిజామాబాద్:(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 01 గురువారం రోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దక్షిణాది రాష్ట్రాలలో నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని చలో చెన్నై పిలుపులో భాగంగా 16 విద్యార్థి సంఘాల విద్యార్థి ప్రతినిధులతో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది ఈ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం. దక్షిణ రాష్ట్రాలలో బలవంతంగా రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు .నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థుల, విద్యావేత్తల సూచనలు లేకుండా నేరుగా పార్లమెంట్లో అమలు చేసి రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. వీటితోపాటు ఈ నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా కార్పొరేట్ చేతుల్లో విద్యాని అప్పగించేందుకే తీసుకువచ్చారని అన్నారు. శాస్త్రీయ విద్యా విధానానికి ఇందులో సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు వీటితోపాటు అయ్యర్ ఎడ్యుకేషన్ కు సంబంధించింది నాలుగు సంవత్సరాలు డిగ్రీ ప్రతిపాదన సరైంది కాదని అన్నారు. ఇలాంటి జాతీయ విద్యా విధానం విపత్తు గా మారిందని అవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా నూతన జాతీయ విద్యా విధానం ప్రైవేటీకరణ కు, కార్పొరేటికరణ కు వత్తాసు పలుకుతుంది అని అన్నారు. అదేవిధంగా పి హెచ్ డి స్కాలర్లకు వచ్చే స్కాలర్షిప్స్ లలో కోతలు విధిస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దక్షిణాది గలాన్ని కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం ప్రధాన లక్ష్యంగా దక్షిణ రాష్ట్రాల విద్యార్థి సంఘాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. విద్య రంగానికి వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మహేష్, దీపిక నాయకులు వేణు, జవహర్,సందీప్, బాపు రావు, తెలంగాణా యూనివర్సిటీ నాయకులు శివ, సురేష్, పూజా, అభిషేక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### నేటి నుంచి 'ప్రత్యేక అధికారుల' చేతిలోకి

## 'జీపీల పాలనా పగ్గాలు'

### -జిల్లాలో మొత్తం 526 గ్రామ పంచాయతీలు
### -సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల నియామకం
### -పెండింగ్ బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచ్ ల ఆవేదన



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 01 ప్రజా కలం ప్రతినిధి : గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీకాలం నిన్నటితో ముగియడంతో నేటి నుంచి ప్రత్యేక అధికారులకు పంచాయతీల పాలన పగ్గాలు ప్రభుత్వం అప్పగించింది. దీంతో నేటి నుంచి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనకు తెరలేచింది. ఇప్పటివరకు సర్పంచ్ల పాలనలో కొనసాగిన గ్రామ పంచాయతీలు ఇకనుండి ప్రత్యేక అధికారుల, పంచాయతీ కార్యదర్శుల సంయుక్త పాలనలోకి వెళ్లిపోయాయి. ఇప్పట్లో సర్పంచ్ల ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పాలన అంశంపై స్పష్టత ఇస్తూ ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున నియమించింది. తిరిగి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే దాకా ప్రత్యేక అధికారులే గ్రామాల్లో పరిపాలన కొనసాగిస్తారు. కామారెడ్డి జిల్లాలో మొత్తం 526 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జిల్లా అధికార యంత్రాంగం స్పెషల్ ఆఫీసర్ల జాబితాను గురువారం విడుదల చేశారు. ఆయా శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు అదనంగా జిపి లకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు అప్పగించారు. వీరిలో స్పెషల్ ఆఫీసర్లుగా జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ రోడ్డు, భవన శాఖ, వ్యవసాయ శాఖ, ఎంపీడీవో, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ తదితర శాఖల అధికారులను జిల్లా యంత్రాంగం నియమించడం జరిగింది. బిల్లులు రాకపోవడంతో ఆందోళనలో సర్పంచులు

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ, ఎస్ ఎఫ్ సి, జనరల్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీలలో సర్పంచుల వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే ఇందులో ఇప్పటివరకు చాలా పనులకు బిల్లుల చెల్లింపు జరగలేదని పలువురు సర్పంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పదవీ కాలం ముగిసినా బిల్లులు రాకపోవడంతో వారు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ జిల్లా అధికారులను వివరణ కోరగా సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులు, తీర్మానాలు, బిల్లులు, స్టాంపులు, సర్పంచ్ ఉప సర్పంచ్ ల సంతకాలు సక్రమంగా ఉంటే బిల్లులు తప్పకుండా వస్తాయన్నారు.

ఎల్లారెడ్డి మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు వీరే ప్రత్యేక అధికారులు....

1) అడవి లింగాల్ కు -ప్రకాష్ ఎంపీఓ,
2) అజామాబాద్ -శారద ఎస్సీ వెల్ఫేర్,
3) అల్మాజీపూర్ -విష్ణు ఆర్డబ్ల్యూఎస్,
4) బిక్కనూర్- ప్రసన్న రాణి ఏపీఎం,
5) బ్రాహ్మణపల్లి- కృష్ణ,
6) ధావల్ మల్కపల్లి - పాపయ్య,
7) హాజీపూర్ తండా- కిషన్ రావు,
8) జంగమయ్యపల్లి- మహిపాల్,
9) కళ్యాణి- సరిత సిడిపిఒ,
10) కొక్కొండ- విజయశాంతి,
11) లక్ష్మాపూర్ - ముఖీద్ ఏఈఓ,
12) మాచాపూర్ -బిక్షపతి,
13) మల్కాపూర్- దుమడ,
14)మల్లాయపల్లి- ఎంపిడివో లక్ష్మి,
15) మీసాన్ పల్లి -రవి,
16) మౌలాన్ ఖేడ్ -నర్సింగ్ రావు,
17) మత్తమాల్- అరుణ్,
18) రేపల్లెవాడ- శ్రీనివాస్,
19) రుద్రారం -సతీష్,
20) సబ్దల్ పూర్- మౌనిక,
21)శివ పూర్- సంగమేశ్వర్,
22)సాతెల్లి- రవీందర్,
23) సోమార్ పేట్- చంద్రశేఖర్,
24) సోమిర్యాడి తండా - శ్రీకాంత్,
25) తిమ్మాపూర్ -భాను,
26) తిమ్మారెడ్డి -కృష్ణ,
27) తిమ్మారెడ్డి తండా- రవీందర్ ,
28) వెల్లుట్ల- మహేందర్,
29) వెల్లుట్ల పేట -వసంతి,
30) వెంకటాపూర్ - రాజా గౌడ్,
31) అన్నాసాగర్- ఎంఇఓ వెంకటేశం

## తెలంగాణాలోనూ.. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 1: తెలంగాణ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రతిపాదించాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తోంది. లోక్ సభ ఎన్నికలు ఉన్నందున ఏడాది మొత్తం బడ్జెట్ పెట్టే వీలు లేదు. అందుకే ఓటాన్ అకౌంట్ పద్దునే ప్రవేశ పెడతారు. ఇందులో తాత్కాలిక కేటాయింపులే ఉంటాయి. పూర్తి బడ్జెట్ లో రాష్ట్రాలకు కేటాయించే గ్రాంట్లపై స్పష్టత వస్తుంది. అందుకే కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాతనే తెలంగాణనూ బడ్జెట్ పెట్టాలని అనుకుంటున్నారు. ముందుగా ఓటాన్ అకౌంట్ పెట్టాలని భావిస్తున్నారు. రేవంత్ సర్కార్ కూడా ఎన్నికలకు ముందు ఓటాన్ అకౌంట్ను, ఎలక్షన్ల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ను శాసనసభకు సమర్పించనుంది. లోక్సభ ఎన్నికల కోడ్ ఫిబ్రవరిలో రానుంది. ఈ క్రమంలో పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టటం సాధ్యం కాదు. అయితే వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలను పూర్తి స్థాయిలో తీసుకుని, అందుకనుగుణంగానే పద్దును రూపొంది స్తున్నారు. కానీ ఎన్నికల నేపథ్యంలో జీతాలు, భత్యాలు, ఇతరత్రా నిర్వహణ ఖర్చులను ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు కోసం ఓటాన్ అకౌంట్ను ప్రవేశపెట్టి, శాసనసభ అనుమతి తీసుకోనున్నారు. ఎన్నికల తర్వాత మరోసారి అన్ని శాఖల పద్దులను క్రోడీకరించి పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రతిపాదిస్తారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ప్రస్తుతానికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు అమలవుతున్న సంగతి తెలిసిందే. మిగతా గ్యారెంటీల అమలు ఎన్నికల తర్వాతే ఉంటుందంటూ ఉన్నతాధ్ధికారులు చెబుతున్నారు. వాటిని అమలు చేయాలంటే నిధులు సమకూర్చుకోవాలి, నియమ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత అధికార యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలోకి దిగి, లబ్దిదారులను ఎంపిక చేయాలి. ఇప్పటికే ప్రజా పాలన పేరిట దరఖాస్తులను స్వీకరించినప్పటికీ వాటి పరిశీలనకు మరింత సమయం పట్టే అవకాశముంది. అందువల్ల మిగతా గ్యారెంటీలన్నీ అమలు కావాలంటే లోక్సభ ఎన్నికలు అయ్యేంత వరకూ వేచి చూడక తప్పదని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఇప్పటికే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని పట్టుబడుతోంది. లోక్సభ ఎన్నికల కోడ్, ఓటాన్ అకౌంట్ పేరిట హామీలను విస్మరించకూడదంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరతామంటూ చెబుతున్న ప్రభుత్వం? అందుకోసం ఎలాంటి వ్యూహాన్ని అమలు చేయబోతున్నదో చూడాలి. ఆర్థిక వేత్తలు, నిపుణులు మాత్రం?'కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు' అనేవి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించినవి కాబట్టి, అవి 'ఆన్ గోయింగ్' పరిధిలోకి వస్తాయి?' అని చెబుతున్నారు.



## డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలి

### - రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కి వినతి

నిజామాబాద్:(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 01

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న డీఎస్సీ నియామకం కంటే ముందు టెట్ రాత పరీక్ష నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర చాత్రోపాధ్యాయుల సంఘం మరియు (పి డి యస్ యు) విద్యార్థి సంఘంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బి. వెంకటేశం మరియు పాఠశాల విద్య కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు నిజామాబాద్ డైట్ కళాశాల (పి డి యస్ యు) అధ్యక్షులు జే. తరుణ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నియామకం చేపట్టకంటే ముందు మొదటగా టెట్ పరీక్ష నిర్వహణ చేపట్టాలని కోరారు. దానివలన చాలామంది నిరుద్యోగులకు డీఎస్సీ రాసుకునే అవకాశాన్ని కల్పించినట్లు అవుతుందని తెలిపారు. టెట్ పరీక్ష నిర్వహిస్తే,ఎవరైతే ఇప్పుడు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, నిరుద్యోగులకు అవకాశం కల్పించినట్లు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో (పి డి యస్ యు) నిజామాబాద్ డైట్ కళాశాల ప్రధాన కార్యదర్శి ఏ. అరవింద్, సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్ర ఛాత్రోపాధ్యాయుల సంఘం సహాయ కార్యదర్శి సాయి తేజ, జేశన్, ప్రశాంత్, సద్విక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీఎంఆర్ కళాశాల 29వ వార్షికోత్సవ వేడుకలు

### విధ్యార్థుల కన్నీటి వీడుగోలు..

గజ్వేల్:01 ఫిబ్రవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞా గార్డెన్స్ లో గురువారం జిఎంఆర్ జూనియర్ కళాశాల 29వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ వంటేరు.గోపాల్ రెడ్డి, ఉమాదేవి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయాపజయాలకు కృంగి పోకుండా, విద్యార్థులు సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశనుండే లోకజ్ఞానం కలిగి ఉండాలని, విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త




వహించాలని, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువు పై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న, ఉన్నత స్థాయిలో ఉండాలన్న సరే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యం అని అన్నారు. వార్షికోత్సవ కార్యక్రమంలో పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే పాటలపై డ్యాన్సులు, నాటికలు, స్టాండ్ అప్ కామెడీ చేసి విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా కళాశాల వారు నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో మరియు క్రికెట్ ఆటల పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు, చదువులో ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరగా ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వివిధ రకాల గేమ్స్ నిర్వహించి అనంతరం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వంటేరు గోపాల్ రెడ్డి, ఉమాదేవి, ప్రిన్సిపల్ రామచంద్రా రెడ్డి, యాజమాన్యం నర్సింహులు, శివ, రాములు, దేవేందర్ రెడ్డి, రాధాకృష్ణ,శర్మ , అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరల్ అవుతున్న బీజేపీ లిస్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి 1: తెలంగాణ బీజేపీ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల కమిటీకి పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన లిస్ట్?ను బీజేపీ పంపించింది. తెలంగాణలోని పది పార్లమెంట్ స్థానాల అభ్యర్థుల జాబితాను వచ్చేవారం విడుదల చేయనున్నారు బీజేపీ పెద్దలు. ఫస్ట్ లిస్ట్?లో ఛాన్స్ కొట్టేసే ఆ నాయకులు ఎవరు? లోక్ సభ ఎన్నికలపై కమలనాథుల వ్యూహమేంటీ ? తెలంగాణలో మెజార్టీ పార్లమెంట్ స్థానాలు దక్కించుకోవడానికి కాషాయ పార్టీ దూకుడుగా వెళ్లాలని నిర్ణయించింది. ప్రత్యర్థి రాజకీయ పక్షాల కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలని భావిస్తున్నారు. ఎలాంటి వివాదాలకు తావులేని లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించేందుకు కసరత్తు చేస్తున్నారు. సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ స్థానాలను సిట్టింగ్?లకే కట్టబెట్టాలని డిసైడ్ అయ్యారు. సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్ పేర్లనే రాష్ట్ర పార్టీ.. కేంద్ర ఎన్నికల కమిటీకి పంపించినట్లు సమాచారం.చేవెళ్ల, మహబూబ్?నగర్, భువనగిరి, మెదక్, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు రెండేసీ పేర్లతో రాష్ట్ర నాయకత్వం.. కేంద్రానికి జాబితాను పంపించింది. మల్కాజిగిరి, జహీరాబాద్ ఎంపీ టికెట్ కోసం అధిక సంఖ్యలో ఆశావాహులు ఉండటంతో ఆ పార్లమెంట్ స్థానాలను ప్రస్తుతానికి పక్కన పెట్టారు. ఆదిలాబాద్?లో సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు స్థానంలో కొత్త అభ్యర్థిని బరిలోదించాలని భావిస్తున్నారు. ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల పరిధిలో బీజేపీ బలహీనంగా ఉంది. ప్రత్యర్థి పార్టీల నుంచి బలమైన అభ్యర్థులను తీసుకుని పోటీ చేయిస్తే ఎలా ఉంటుందనే దానిపై కమలనాథులు చర్చిస్తున్నారు. ఎస్సీ రిజర్వ్?గా ఉన్న నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ స్థానాలను గెలిచేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదపాలని భావిస్తోంది. ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం వెలువడితే ఈ మూడు స్థానాలను కైవసం చేసుకోవచ్చని కాషాయ పార్టీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు.సిట్టింగ్ ఎంపీలతో పాటు మరో ఏడు స్థానాలను బీజేపీ తొలి జాబితాలో విడుదల చేసే అవకాశముంది. సామాజిక సమీకరణాలను సమతుల్యం చేసుకుంటూ టికెట్ల కేటాయింపు ఉండనున్నట్లు తెలుస్తోంది. బీసీలకు 5 స్థానాలకు తగ్గకుండా కేటాయించనున్నట్లు సమాచారం. మున్నూరు కాపు, గౌడ, ముదిరాజ్, యాదవ సామాజిక వర్గాలకు సీట్లు కేటాయించి ఆయా వర్గాల ఓట్లు రాబట్టాలని భావిస్తున్నారు.



## స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషి:కోలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

స్థానిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న మంచినీరు, డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను తెలుసుకొని వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు జీ. వరమ్మ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి కొనసాగింపే ఈ బడ్జెట్

### :మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ దేశ అభివృద్ధి సంక్షేమానికి కొనసాగింపుగా మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అభివర్ణించారు. వికసిత భారత్ కి మూల స్తంభాలైన యువత, పేదలు, మహిళలు, రైతుల సాధికారతకు ఈబడ్జెట్ కృషి చేస్తుందని అన్నారు. సామాన్య, పేద మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా వారి జీవన శైలిని సులభతరం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఈబడ్జెట్ ని ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రగతిశీల బడ్జెట్ ని ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ సీట్లు గెలిచి ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ని వారి నివాసంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద తోపాటు మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు



మర్యాదపూర్వం కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో అసెంబ్లీలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమ అనంతరం నందినగర్ లోని ఆయన నివాసంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కలిశారు. ఈసందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో గులాబీ జెండాను ఎగరవేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై మేడ్చల్ జిల్లాఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మల్కాజిగిరిలో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో వెళ్లాలని విజయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, చామకూర మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత విద్వేషాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది:క్యాలెండర్ ఆవిష్కరణలో వక్తల పిలుపు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలైన అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి, కుల హత్యలు లాంటి అంశాలను పట్టించుకోకుండా కేవలం మత ప్రచారంపై దృష్టి పెట్టి అధికారంలోకి రావడానికి ప్రజల మధ్య చిచ్చుపెట్టుతున్నదని దాన్ని అడ్డుకోవాల్సిన భాధ్యత చదువుకున్న ప్రతి మేధావి పైన ఉందని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. గురువారం జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో చార్వాక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసమావేశానికి సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షత వహించగా అరుణోదయ అధ్యక్షుడు మోహన్ బైరాగి, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం నాయకులు గ్యారా శ్రీనివాస్, జన విజ్ఞాన్ వేదిక రాష్ట్ర కోశాధికారి వరప్రసాద్, నాస్తిక హేతువాదులు ప్రభాకర్, బురాన్, రామస్వామి, ప్రవీణ్, వెంకట్, హరినాథ్, కిషన్ రావ్ ల తో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం ఉపయోగించేది క్రీస్తు పూర్వ, క్రీస్తు శకం అంటూ క్యాలెండర్ లను ఉపయోగిస్తున్నారని కానీ అంతకుముందు నుండే మానవులు ఉన్నారని ఆ యుగాలను కలిపి చార్వాక రామకృష్ణ ఈక్యాలెండర్ ను రూపొందించారని, ఆయా కాలంలో జరిగిన సంఘటనలు, జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఇందులో వివరిస్తూ ప్రజలు మూఢనమ్మకాలు, దేవుడు, దయ్యం అంటూ అభివృద్ధికి మూలం జ్ఞానం, విజ్ఞానం దానికి మూలం సైన్స్ అంటూ ప్రచారం చేసారన్నారు. సైన్స్ ప్రకారం చేసి ప్రజల్లో నెలకొన్న భయాలను తొలగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి ప్రజలు పడే కష్టాలు ప్రజలే తీర్చుకోవచ్చని అనవసరంగా బాబాలు, మంత్రాలు అంటూ మోసపోకుండా పనిచేయాలని ఈసందర్భంగా ఏకాభిప్రాయానికి వచ్చారు.





## కిరాణా షాపులను తనిఖీ చేసిన ఫుడ్ సెప్టి అధికారుల

### - ఫుడ్ సేఫ్టీ అధికారులను అడ్డుకొని అసభ్య పదజాలంతో దూషించిన కిరాణం షాప్ యజమాని...

### - అధికారుల పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



**వలిగొండ ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి):**

వలిగొండ మండల కేంద్రం లోని కిరాణా షాపులు, హెూటల్స్ ను గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు.తనిఖీలో భాగంగా మణికంఠ కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా షాపు యజమాని ప్రభుత్వ మహిళా అధికారుల విధులకు అడ్డుపడి దురుసుగా,అసభ్య పదజాలం తో దూషించడంతో యాదాద్రి జిల్లా డిసిపికి,స్థానిక ఎస్సైకి సమాచారం అందించగా వెంటనే స్పందించిన ఎస్సై డి మహేందర్ లాల్ సంఘటన స్థలానికి చేరుకొని అధికారులకు రక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా జోనల్ ఫుడ్ సేఫ్టీ అధికారి జ్యోతిర్మయి,యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి పి.స్వాతీలు విలేఖరులతో మాట్లాడుతూ తమ సర్వీసులో ఎన్నో షాపులు,హెూటల్ తనిఖీలు నిర్వహించాము,కానీ ఇలాంటి వ్యక్తి మాకు తారాస పడలేదు. పైగా అమ్మె ప్రతి ఒక్క వస్తువు షాపులలో కాలం దాటినవి, బూజు పట్టిన తినుబండారాలు విక్రయిస్తున్నారు,ఇలాంటి సరుకులు అమ్మే వారిపై ఉక్కు పాదం మోపుతా మని, అందుకు ప్రజలు,షాప్ యజ మానులు సహకరించాలని అన్నారు. అధికారుల ఫిర్యాదు మేరకు మణికంఠ కిరాణం షాపుల యజ మానినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

### పట్టభద్రుడు నోముల ఉపేందర్

**అడ్డగూడూర్ :ఫిబ్రవరి 01 (ప్రజాకలం ప్రతినిధి )**

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు పట్టణానికి చెందిన పట్టభద్రులు అందరు గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన మళ్లీ దరఖాస్తు దరఖాస్తు చేసుకున్న వాళ్లకే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే అవకాశం ఉంటుందని అడ్డగూడూరు పట్టణానికి చెందిన పట్టభద్రుడు నోముల ఉపేందర్ తెలియజేశారు, మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు 01/ 11/2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వారు, అడ్డగూడూరు తాహశీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి. 06. 2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, ఇట్టి దరఖాస్తు కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, లతో గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకం చేయించుకుని తాహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు



చేసుకోవాల్సిందిగా కోరారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి01, (ప్రజా కలం)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపుమేరకు ఈరోజు భూధన్ పోచంపల్లి లో ఓబీసీ మోర్చ అధ్యక్షుడు గంగాపురం శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్య మంత్రి, స్వాతంత్ర సమర యోధుడు, వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రైతుల హక్కు కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడు కర్పూరి ఠాగూర్‌కి భారత ప్రభుత్వం వారికి లిభారతరత్నఅవార్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలు పుతూ. వారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమానికి భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ గారు, రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ ఎన్నం శివకుమార్ , సీనియర్ నాయకులు నోముల గణేష్ , చౌదరి మెట్టు బిక్షపతి చారి, అంజయ్య చారి, పట్టణ ఉపాధ్యక్షులు భారత బాలరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శేఖర్, కార్యదర్శులు గొలనుకొండ ప్రభాకర్, కొండ నరేందర్, బీజేవైఎం అధ్యక్షుడు వంగూరు సిద్దు, ఎస్సీ మోర్చా అధ్యక్షు లు మోటాపురం రవి, కోశాధికారి చిటుకుల అంబదాసు, బుత్ అధ్యక్షులు ఇటేమోని బాలయ్య, సీత మణికంఠ, నిఖిల్, మరియు నాయి బ్రాహ్మణ సోదరులు చింతల ప్రకాష్, లంగారు లక్ష్మయ్య, లంగారు సాయి, చింతల శ్రీధర్, లంగారు నవీన్, లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన

### - రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు

వలిగొండ ఫిబ్రవరి 1 ప్రజాకలం: సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు



అన్నారు.మండల కేంద్రంలోని భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి పై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు,కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని,తెలియని మెసేజ్ లపై క్లిక్ చేయరాదని తెలిపారు.ఆయన వెంట ఎస్ఐ మహేందర్ లాల్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాస్ నగర్ బస్తి కమ్యూనిటీ హాల్ ను వెంటనే ఖాళీ చెయ్యాలి:

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

జగతగిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్లో ఉన్న బస్తి కమ్యూనిటీ హాల్ ను గత బస్తి అధ్యక్షుడు కమ్యూనిటీ హాల్ ను నిర్మించేటప్పుడు కమ్యూనిటీ హాల్ అని చెప్పి నిర్మించి తరువాత ఎవ్వరికి చెప్పకుండా సులేమాన్ అనే వ్యక్తి పేరు మీద దొంగతనంగా కరెంట్ మీటర్ తెప్పించి లీజ్ కు ఇవ్వడం జరిగింది. బస్తి వాసులు గతంలోనే నిలదీస్తే ఒక్క సంవత్సరం లోపు ఖాళీచేయిస్తానని చెప్పి ఇప్పుడు ఖాళీ చేయించకుండా మోసం చేస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి కిరాయిదారుడిని ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చర్యలు తీసుకొని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వచ్చే ప్రజావాణిలో కంప్లైంట్ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బస్తి వాసులు సీనియర్ నాయకులు నర్సయ్య,బస్తి కమిటీ సభ్యులు ఖయుమ్, ప్రవీణ్, మురళి గౌడ్, ప్రకాష్, కిరణ్, సంతోష్, రాజుల తో పాటు బస్తి ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్టీసీకి సేవలందించడం ఆనందంగా ఉంది

### - పదవి విరమణ సభలో విఆర్కె రెడ్డి.

మేడిపల్లి (ప్రజాకలం) : ఆర్టీసీ సంస్థతో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని విర్కే రెడ్డి అన్నారు.ఆర్టీసీ సీనియర్ అసిస్టెంట్ గా సేవలందించిన విఆర్కే రెడ్డిని సంస్థ ప్రతినిధులు జూబ్లీ బస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ మనుగడ కోసం అహర్నిశలు కృషి చేశాడని ఆయన లేని లోటు పూడ్చలేనిదని కొనియాడారు.అనంతరం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలోని ధరణి కాలనీలో బందు మిత్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ అత్మీయ అమ్మేళనానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య,మధుసూదన్ రెడ్డి,నాయకులు జావిద్ ఖాన్,బంధుమిత్రులు శ్రీకాంత్ రెడ్డి,రాజా,ప్రభు, శర్మ, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ ఆర్గనైజేషన్ విద్యా సేవలు అభినందనీయం

### - జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి



వలిగొండ పిబ్రవరి 1 ప్రజాకలం: విద్యార్థుల విద్యాభివృద్ధి ఆరోగ్య సంక్షేమానికి గ్రేటర్ నల్లగొండ ఆర్గనైజేషన్ సంస్థ సేవలు అభినందనీయమని జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్గొండ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నారై సుదీర్ రాజు పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న సుమారు 400 మంది విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించడానికి నగదును జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు కష్టపడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలలకు,మండలానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు స్నాక్స్ కోసం ఆర్థిక సాయం అందజేసిన ఎన్ఆర్ఐ సుదీర్ రాజు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీదర్,బుస్సా రమేష్,శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకో జు భాస్కర్,గంగాదరి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు

## నా చిన్ని హృదయం కవిత సంపుటిని ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి





**వలిగొండ ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి):**

మండల పరిధిలోని గొల్నేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకరి కృష్ణ ప్రసాద్ రచించిన "నా చిన్ని హృదయం" కవిత్వ సంపుటిని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి పాల్గొని పుస్తక ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుకోజు భాస్కర్,బుస్స రమేష్,ఆనంద్ ప్రసాద్,మిర్యాల దామోదర్, గంగాధరి బిక్షపతి,రమాదేవి, ప్రభాకర్,మంజుల,కస్తూరి, సరళ,ఎన్ఆర్ఐ సుధీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్, ఎస్ ఐ లను మర్యాద పూర్వకంగా కలసిన మండల సీనియర్ సిటిజన్ అధ్యక్ష కార్యదర్శులు

అడ్డగూడూరు:ఫిబ్రవరి 01(ప్రజాకలం ప్రతినిధి) ఆల్ సీనియర్ సిటిజన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గురువారం మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటి తహసీల్దార్ సత్యనారాయణ లను ,అలాగే పోలీసు స్టేషన్ లో ఎస్ ఐ నాగరాజు లను సీనియర్ సిటిజన్ అధ్యక్ష కార్యదర్శులు కానుగుల రాము బైరెడ్డి రాంరెడ్డి మర్యాద పూర్వకంగా కలసి డైరీ ఇచ్చి శాలువాతో సన్మానించారు.







## బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ సన్మానించిన బిజెపి రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 01, (ప్రజా కలం)

బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ ని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు , మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి శుభకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భం గా కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్ర శేఖర్ జీ మార్గదర్శకాత్వంలో రాష్ట్రంలో బిజెపి రాబోవు రోజుల్లో మంచి పలితాలను సాదిస్తుందని అశాభావాన్ని వ్యక్తం చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



మహేశ్వరం, ఫిబ్రవరి 01, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 31వ డివిజన్ లోని బాలాజీ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, పి. శ్రీనివాస్, ధర్మేంద్ర కుమార్ శర్మ, మనోహర్, శ్రీశైలం, ధనుంజయ్ రావు, రాజ్ కుమార్, సి బలరాజ్, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డిని సన్మానించిన రంగారెడ్డి జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి అలువాల శేఖర్

మహేశ్వరం, ఫిబ్రవరి 01, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి అలువాల శేఖర్



ఆధ్వర్యంలో నాలుగో సారి ఎన్నికైనా సందర్బంగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డిని శాలువతో సన్మానించారు. జిల్లాలో బిజెపి పార్టీని మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు రాములు, పులిమామిడి బూత్ అధ్యక్షులు బట్టు అంజయ్య, ఎనుముల గణేష్, అంబటి రమేష్,సురేష్,బిక్షపతి,రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు దిద్దల అశోక్ కుమార్



మహేశ్వరం, ఫిబ్రవరి 01, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి వచ్చిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దిద్దల అశోక్ కుమార్ కెసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. కెసిఆర్ ఎప్పటికి ఆరోగ్యంగా ఉంటూ రాజకీయాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షించారు.



## ఘనంగా సర్పంచ్ కు పాలకమండలి సభ్యులను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి,కల్వకుర్తి, ఫిబ్రవరి 01, (ప్రజా కలం)

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రైతువేదిక లో సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసిన సందర్భంగా ఘనంగా సన్మానానించడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సంగీతాశ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 5 సంవత్సరాల పదవీకాలంలో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగింది. సర్పంచ్ పదవిని ఒకభాద్యత గా నిర్వహించి గ్రామాని సస్యశ్యామలం చేశానని సర్పంచ్ పదవికే విరమణ కానీ ప్రజా సేవకు కాదని సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు.. అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, ఉప్ప సర్పంచ్ అజీజ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కున రవి,వార్డు సభ్యులు యదయ్య,శ్రీను,విజయ్ కుమార్, శ్రీరామ్,పెంటయ్య గౌడ్, జంగయ్య, అంజిరెడ్డి,రాజు,కార్యదర్శి శరత్ కుమార్,వివిధ




గ్రామాల సర్పంచ్ లు లింగమ్మ దశరథ్ నాయక్, చంద్రయ్య, జోలం జయ్యమ్మ వెంకటయ్య ,విజయ్ కుమార్ రెడ్డి,ఈశ్వర్ నాయక్,రాములు, హైమావతి రామస్వామి,గ్రామ కో ఆప్షన్ లు వెంకట్ రెడ్డి,బుచ్చయ్య, గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు. నరేందర్ గౌడ్, నాయకులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉపసర్పంచ్‌లను సన్మానిస్తున్న కెఎన్ఆర్ యూవసేన జిల్లా నాయకుడు రాథోడ్



ఆమనగల్,ఫిబ్రవరి 01, (ప్రజా కలం)

ప్రజాప్రతినిధులు తమ పదవి కాలంలో సంక్షేమం అభివృద్ధికి పాటుపడటంతో పాటు నిత్యం అందుబాటులో ఉంటేనే ప్రజా మన్ననలు పొందగలుగుతారని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు.

గురువారం అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో నేటితో ఐదు సంవత్సరాలు సర్పంచుల పదవీకాలం ముగిసినందున వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు,అనంతరం గ్రామ సర్పంచ్ అంబర్ సింగ్.ఉపసర్పంచ్ మల్లేష్ లను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ పదవి అలంకారం కాదని బాధ్యత అని గుర్తు చేశారు.సర్పంచ్.ఉపసర్పంచ్ కలిసి చేసిన సేవలు ఎన్నో గొప్ప పనులు ఉన్నాయన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ఎంతగానో కష్టపడ్డారన్నారు.

చేసిన పనులకు బిల్లులు వచ్చిన. రాకున్నా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగారని కొనియాడారు. అనంతరం గ్రామ యూవకులు కలిసి సర్పంచ్.ఉపసర్పంచ్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, జైరాం,సిమ్రాన్, కుమార్,మల్లేష్, నందుహేమ, కిషన్,రఘు,రాజేష్,పాండు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 01, ప్రజా కలం ప్రతినిధి: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సర్దార్ నగర్ లో గత కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ సర్దార్ నగర్ లోని ఈ బ్లాక్ లో రోడ్డుకు దిగువ బాగాన ఉన్న మజీద్ వైపు లోతట్టు ఉండడం వలన రోడ్డు వేసినట్లయితే రాబోయే వర్షాకాలంలో మజీద్ వైపు ఇండ్లు మునిగిపోయే ప్రమాదం ఉందని స్థానికులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి రోడ్డుకు సమానంగా దిగువ భాగాన ఉన్న లోతట్టు ప్రాంతాన్ని సమానంగా చేయాలని ఎట్టి పరిస్థితిలోనూ వర్షపు నీరు, డ్రైనేజ్ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా వెళ్లిపోయే విదంగా చర్యలు తీసుకుని రోడ్డు పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అదేవిధంగా సర్దార్ నగర్ ఈ బ్లాక్ లో మంచినీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేసి కనెక్షన్లు మాత్రం ఇవ్వలేదని మహిళలు చెప్పడంతో వెంటనే వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, వీరారెడ్డి, హమీద్, రియాజ్, బాబా, సలీం, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగింపు

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా- మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ కురుమలగూడ గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించుకున్న నిర్మాణాలను రెవెన్యూ అధికారులు తొలగించారు. గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో 8 జెసిపిల సహాయంతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి అక్రమ గృహ నిర్మాణాలను తొలగించారు.

## దంపతులపై తుపాకీ తో దాడి

అన్నమయ్య: దంపతులపై తుపాకీతో దాడి చేసిన సంఘటన బుధవారం రాత్రి కురబలకోట మండలంలో జరిగింది.ఘటనకు సంబంధించి బాధితుల కుటుంబ సభ్యులు ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు. అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండలం,ముదివేడు గ్రామం,దిన్నె మీదపల్లెకు చెందిన దంపతులు సరస్వతమ్మ(50),జి.రెడ్డిశేఖర్ రెడ్డి(55)లను పొరుగు గ్రామం బద్ది పల్లికి చెందిన మల్ రెడ్డి అలియాస్ మల్లి పొలంలో జొన్న పంట సాగు చేసిన విషయమై జరిగిన గొడవలో నాటు తుపాకితో దంపతులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.కుటుంబ సభ్యులు గమనించి బాధితులను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయించారు.



## విగ్రహా ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

తలకొండ పల్లి, కల్వకుర్తి, ఫిబ్రవరి 01, (ప్రజా కలం)

తలకొండ పల్లి పట్టణం లో స్థానిక సర్పంచ్ నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ కోట మైసమ్మ దేవాలయం విగ్రహా ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ ఉ



ప్పల వెంకటేష్ పాల్గొని ప్రారంభించారు.అనంతరం దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత జ్యోతయా, ఎంపీపీ నిర్మల శ్రీశైలం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శేఖర్, అంజయ్య, జంగయ్య, గురువయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### తెలంగాణా బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చంటి ముదిరాజ్

మహేశ్వరం, ఫిబ్రవరి 01,(ప్రజా కలం)

బీసీ కులగణన చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని



స్వాగతిస్తున్నామని తెలంగాణా బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చంటి ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన చేపడతామని సీఎం చేసిన ప్రకటనపై చంటి ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. కుల గణనతో బీసీ కులాలు, ఉప కులాలన్నింటికీ ప్రభుత్వ పథకాల్లో సముచిత న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణన బిల్లు పెట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండటంపై చంటి ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు.

## మీ వెంటా ఉంటా మీ అడుగులో అడుగై నడుస్తా - జగదీశ్వర్ గౌడ్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 01, ప్రజా కలం ప్రతినిధి:

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్, బాగ్ అమీర్ కాలనీలలో శేరి లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ గురువారం పర్యటించి స్థానికంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, రఘునందన్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కూన సత్యం గౌడ్, వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి, విద్యా కల్పన ఏకాంత్ గౌడ్, శాంతినగర్ అధ్యక్షుడు మురళి, సీనియర్ నాయకులు గుందడి యాదన్న, ప్రవీణ్, మహేందర్, దుర్గారాణి, సాగర్, మూకయ్య, రాఘవులు, షేక్ హయత్, పరశురాములు, రమేష్, యాకయ్య, యూసుఫ్, అశోక్, శ్యాం, దుర్గాప్రసాద్, విష్ణు, రాజు, మణికంఠ మహిళలు లక్ష్మి, ప్రావీణా, శ్రావణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సేవలు మరువలేనివి

- టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

- 'ప్రజాకలం' తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ప్రజాకలం ప్రతినిధి):** గాంధీ భవన్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రజాకలం సంపాదకులు కలకొండ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజాకలం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను భుజాల మీద ఎత్తుకొని నిరంతరం జనం కోసం జనం మధ్యలో ఉంటూ, సమస్యలను ఎత్తిచూపుతూ అవినీతి అన్యాయాలను వెలుగులోకి తీసుకు వస్తు, అధికారుల చేత సమస్యలను పరిష్కారం అయ్యేలా చేస్తూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రాణాలకు తెగింపుతో కత్తి మీద సాములాంటిది జర్నలిస్ట్ విధులు అని అన్నారు. ఇలాంటి విలువ కలిగిన ప్రజాకలం పత్రిక యాజమాన్యం క్యాలెండర్ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజాకలం పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసు శ్రీకాంత్ గౌడ్, ఆకుల మధు, రాంపల్లి సురేష్, కడం విక్రమ్, బీసు సాయి కుమార్ గౌడ్, పులిపలుపుల లెనిన్ గౌడ్, జలెందర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సంక్షేమానికి పత్రికలు కీలక పాత్ర పోషించాలి

### ప్రజా కలం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన భూదాన్ పోచంపల్లి తహసిల్దార్ వీరాబాయి

**భూదాన్ పోచంపల్లి: ఫిబ్రవరి01 (ప్రజా కలం)** ప్రజా సంక్షేమానికి పత్రికలు కీలక పాత్ర పోషించాలని పోచంపల్లి తహసిల్దార్ వీరాబాయి అన్నారు. గురువారం నాడు భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ వీరాబాయి డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఆర్ ఐ వెంకట్ రెడ్డి తో కలిసి ప్రజా కలం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోచంపల్లి తహసిల్దార్ వీరాబాయి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులకు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రజా కలం పత్రిక ప్రజల ఆదరణ పొందాలని కోరా రు. ప్రజా సమస్యలపై వార్తా రూపంలో అధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రికలను అభినందిస్తూ ప్రజా కలం పత్రిక మరింతగా ఆదరణ పొందుతూ ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని తహసిల్దార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూదాన్ పోచంపల్లి ప్రజా కలం రిపోర్టర్ గోళి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com